ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 74343

బియ్యం : కేన్సర్

న్యూఢిల్లి ఫిబ్రవరి 13— పురుగు పట్టిన బియ్యంవల్ల లివర్ కేన్సర్ రావచ్చు. ఎలుకలువంటి కొన్ని జంతువులు పురుగు పట్టిన బియ్యాన్ని తింటే లివర్ కేన్సర్ వచ్చినట్టుగా రుజువైనట్టు టోక్యో విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఎస్. షిబట తెలియజేశారు. ఈ విధమైన బియ్యాన్ని భుజిస్తే మనుష్యులకు కేన్సర్ వస్తుందో లేదో చెప్పడం తొందరపాటు కాగలిగినప్పటికి. ఇండియావంటి వేడి వాతావరణంగల దేశంలో అట్టి ప్రమాదం లేదని చెప్పజాలమని యు. ఎన్ ఐ. విజ్ఞానశాస్త్ర విలేకరి సూచిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122706

చిట్టి చిట్టి బిస్కట్లు చిట్టి పాపలకు ముచ్చట్లు
కారమెల్లి సాల్టు బిస్కట్లు కరకరలాడే బిస్కట్లు
ampro అంప్రో వారి చిట్టీచిట్టీ
నూతన సృష్టిలోనే యున్నది
బాలలకు మంచి పుష్టి
AMPRO FOOD PRODUCTS, Hyderabad-39

సంపుటి 12 :: సంచిక 222 | విజయవాడ, ఫిబ్రవరి 14, 1972 సోమవారం | 6 పేజీలు : 18 పైసలు (Inclusive of Excise Duty)

రాష్ట్రంలో కాంగ్రెసునుంచి 14 మంది లెజిస్లేటర్ల బహిష్కరణ

అసెంబ్లీ ఎన్నికలలో అధికార అభ్యర్థులతో పోటీ చేస్తున్నందుకు పారీనుంచి 97 మంది తొలగింపు

మరొకనూరుమంది సభ్యులపైనకూడా క్రమశిక్షణ చర్య సంభవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 13—

అధికార కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ చేస్తున్న 97 మంది కాంగ్రెసువాదులను ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నేడు పార్టీ నుంచి బహిష్కరించింది వీరిలో ప్రస్తుత లెజిస్లేటర్లు 14 మంది వున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. పతిరావు బూరగడ్డ రంగనరావు. బొడ్డా దక్షపాణి నేను జానికాను విడుదలచేస్తూ వెంకటరెడ్డి రాపాటి మహానంద ఎస్. విఠల్‌రెడ్డి పి. మధుసూదనరెడ్డి, గడ్డంపల్లి నారాయణరెడ్డి, వీరంతా కొనసాగుతారు. దిని కొండయ్యదొరి (ఎం.ఎల్.సి)

అధికార అభ్యర్థులతో పోటీచేస్తున్నందుకు పార్టీనుంచి తొలగింపబడిన కాంగ్రెసువాదుల పేర్లు జానికా:

శ్రీకాకుళం జిల్లా

ఎచ్చెర్ల: దువ్వాడ కృష్ణమూర్తి నాయుడు, పాలకొండ: తండ్రి మూడామణిదేవి పైరిదర్లు, పార్వతీపురం: చీటి పరశురాం నాయుడు, పెద మానాపురం: లక్ష్మీనాయుడు తెంటు, ఉణుకూడు: మామిడి రాజగోపాల నాయుడు, పాలకొండ: ఇలపావస్వామి నాయుడు, పాలకొండ: పడాలి శ్రీరామ సింహులు, నగరికటకం: పైడి శ్రీరామ [illegible] పొందూరు: అక్కల నాయుడు ఉడుకొల.

గుంటూరు జిల్లా

మానపూడి సింగం బసవపున్నయ్య రేపల్లె: పైనేని సీతారామయ్య దుగ్గిరాల: పసుపులేటి కృష్ణమూర్తి, పొన్నూరు: దొప్పలపూడి రంగారావు, మంగళగిరి: గుజ్జల గంగాధరరెడ్డి, తాడికొండ: బండ్ల మూడి సుబ్బయ్య, పెదకూరపాడు: అడివా రామస్వామిరెడ్డి, సింగం పుల్లారెడ్డి మాచెర్ల: జంటకంటి నాగిరెడ్డి.

పశ్చిమ గోదావరి

పాలకొల్లు: బోడిశెట్టి సూర్యారావు. భీమవరం: వై. వెంకటరామరాజు. ఉండి: పి. వెంకటలక్ష్మి తిమ్మరాజు. చింతలపూడి: డి. కోటేశ్వరరావు.

మహబూబ్‌నగర్

అచ్చంపేట: పి. రాధాకృష్ణ, నాగర్ కర్నూలు: ఎ రామచంద్రారెడ్డి, జడ్చర్ల: గుర్జా విశ్వనాథం, దాలిపాటి మల్లయ్య.

అలంపూర్: కృష్ణారెడ్డి, శ్రీరామిరెడ్డి కొల్లాపూర్: పిన్నగుడు కృష్ణారెడ్డి, కె రంగదాస్.

గద్వాల్: గోపాలరెడ్డి, గౌని ప్రతాపరెడ్డి శ్రీనివాసరావు.

కారంగల్: నాయదరిమ్ వెంకటయ్య, కె. శ్రీనివాసరెడ్డి.

ఒంగోలు జిల్లా

పర్చూరు: నుద్దకూరి నారాయణరావు. అద్దంకి: దండు రామకృష్ణారెడ్డి. కనిగిరి: పి. వెంకయ్యనాయుడు.

వరంగల్ జిల్లా

జనగామ 1. డి. శ్రీరామరెడ్డి, 2. డాక్టర్ పి. ఆర్. రెడ్డి, చెన్నూరు: కె. మధుసూదన రెడ్డి, వరంగల్: ఎన్. రాజేంద్రప్రసాదరావు జి

(మిగతా 3 వ పేజీలో)

కృష్ణానదిలో శివరాత్రికి 3 లక్షల మంది స్నానాలు

విజయవాడలో స్నాన ఘట్టాలవద్ద బందోబస్తు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 13— మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ తెల్లవారు జామునుండి. నేటి మధ్యాహ్నం వరకు సుమారు మూడు లక్షల మంది ఇక్కడ కృష్ణానదికి చెందిన దుర్గాఘాట్, పున్నమి ఘాట్, బందరు ఘాట్ విద్యాధరపురం లాంచీ రేవులవద్ద స్నానాలు చేశారు.

గత శివరాత్రి సమయంలో కృష్ణానదిలో ఆనుగురు మునిగిపోవడంతో నేడు పోలీసు బందోబస్తును అధికం చేశారు రిజర్వు, హోంగార్డు పోలీసుదళాలకు చెందినసుమారు మూడు వందలమంది రక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రాఫిక్‌ను వైదిక్షమీదుగా మళ్ళించారు. ఒకటవ పర్యాటక ఇన్స్పెక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావు, ఒకటవ పట్టణ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ చౌరి ప్రత్యేక బ్రహ్మదాసు, ఎస్సైలు మూడు వందల ప్రాంతరక్షణకై ఏర్పాటులను ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలియపరుచుటకుగా దూరదర్శన యంత్రాలను నెలకొల్పి ప్రచారం చేశారు.

మునిసిపాలిటీ కూడా ఈసారి స్నానాల మీద వచ్చే ఎన్నికల చేశారు. హెలు అధికారి శ్రీ కె రామకృష్ణారావు ఆధ్వర్యంలో సరిగా జరిగేటట్టు చూశారు.

ఈ సంవత్సరం ఇంతవరకు పెద్ద ప్రమాదాలు జరగలేదు.

ఇండియా, బంగ్లాదేశ్‌ల వాణిజ్యం ఒప్పందం

ఢాకా నుంచి త్వరలో ఉన్నతాధికార ప్రతినిధివర్గం ఢిల్లీ పయనం

ఢాకా, ఫిబ్రవరి 11—

ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనడానికి గల అవకాశాలను గురించి చర్చించే నిమిత్తం ఈ వారంలో బంగ్లాదేశ్ వాణిజ్య మంత్రి శ్రీ ఎం. ఆర్. సిద్దికి నాయకత్వాన ఒక ఉన్నతాధికార వాణిజ్య ప్రతినిధి వర్గం ఢిల్లీ వెళ్ళవచ్చునని బి. ఎస్. ఎస్. తెలియజేస్తున్నది.

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ ఇటీవల కలకత్తా వచ్చినప్పుడు రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక వాణిజ్య సంబంధాలను గురించి చర్చించడానికి ఇండియా రావలసిందిగా ఆహ్వానించారు.

రెండు దేశాలమధ్య వాణిజ్యం ప్రభుత్వాల నాయిలో జరగగలదని తెలుస్తున్నది. సరిహద్దులలో కొద్దిపాటి వాణిజ్యం ప్రయివేటు వ్యాపారులు జరపవచ్చు. [illegible] పనిచేస్తున్న [illegible] వస్తువుల వ్యాపారం నిషేధించారు

బంగ్లాదేశ్ ఎగుమతి వాణిజ్యం లక్ష్యం

ఢాకా, ఫిబ్రవరి 13— 1972-73 లో బంగ్లాదేశ్ ఎగుమతి వాణిజ్యం లక్ష్యం 400 కోట్లమేరకు పెంచాలని నిర్ణయించినట్టు వాణిజ్య మంత్రి శ్రీ ఎం. ఆర్. సిద్దికి విన్న ప్రకటించారు.

ఆయన నిన్న ఇక్కడ పత్రికలవారితో మాటాడుతూ దిగుమతుల విధానాన్ని త్వరలో ప్రకటించనున్నట్లు చెప్పారు. దిగుమతి విధానం ప్రకటించేటప్పుడు విడిభాగాలు, అత్యవసర వస్తువులను దిగుమతి చేసుకొనగలమని శ్రీసిద్దికి వివరించారు.

(మిగతా 3 వ పేజీలో)

లోకంతీరు

"మీ కెందుకుబాబూ, నేను చూచుచుంటానా! కనబడ్డ వాళ్ళందరికీ నమస్కారం పారేయండి, ఈ నాలుగురోజులూ. ఓట్లు అవే పడతాయి!"

రాష్ట్రంలో 48 స్థానాలలో 70 మంది ముస్లిం, క్రైస్తవ అభ్యర్థుల పోటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 13—

రాష్ట్రంలోని 287 అసెంబ్లీ నియోజకవర్గాలలోను 48 స్థానాలకు ముస్లింలు, క్రైస్తవులతోసహా అల్పసంఖ్యాక వర్గాల వారు 48 మంది పోటీ చేస్తున్నారు.

మైనారిటీ వర్గానికి చెందినవారు ఎక్కువగా నాదినే [illegible] దాఖలు చేసినవి కూడా పట్టణ ప్రాంతాలలో మాత్రమే. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ప్రాంతాలలోను కాంగ్రెసుపార్టీ తరఫున అల్పసంఖ్యాక వర్గాలకు చెందినవారు 20 మంది పోటీచేస్తున్నారు.

14 మంది ముస్లింలు, 10 మంది క్రైస్తవులు పోటీలో వున్నారు.

కొన్ని జిల్లాలలో ప్రధాన పట్టణాలైన విశాఖపట్నం, కాకినాడ, విజయవాడలలో కాంగ్రెసుపార్టీ ముస్లిం అభ్యర్థులను నిలబెట్టింది.

గుంటూరు: ఒంగోలుజిల్లాలలో కాంగ్రెసు ఒక ముస్లిం మహిళకు, క్రైస్తవ మహిళను అభ్యర్థులుగా నిలబెట్టింది

కాంగ్రెసు పార్టీ "సెక్యులర్" విధానాలకు అనుగుణంగా జంటనగరాలలో ముస్లింలు అధికంగా గల ప్రాంతాలు మైనారిటీ కులాలకు చెందిన వారిని అభ్యర్థులుగా నిలబెట్టాలని కోరినప్పటికీ, ఇక్కడ కాంగ్రెసు నాయకులు, కేంద్రం నాయకులు బలవంతపు మార్పు చేయడానికి ఇష్టపడలేదు. మామూలుగానే ముస్లింలు ఎక్కువగా వున్న ప్రాంతాలలో ముస్లిం అభ్యర్థులనే నిలబెట్టారు

కమ్యూనిస్టు, ముస్లింలీగ్, పంజాబ్, పెజంటస్ లేబర్ పార్టీ, డి. ఎం. కె. లతరఫున అల్పసంఖ్యాక వర్గానికి చెందిన మనుగా పోటీచేస్తున్నప్పటికి అధికార కాంగ్రెసు పోటీచేస్తున్న అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన అభ్యర్థులలో ఎక్కువమంది ఇండిపెండెంట్లు.

ప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వం గందరగోళ స్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 —

అధికార కాంగ్రెసు అభ్యర్థులతో పోటీ చేస్తున్న కాంగ్రెసు వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవడానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు తన్నుసే నిర్ణయం తీసుకున్నప్పటికి, ఇండిపెండెంట్లుగా పోటీచేస్తున్న వారిలో ఎవరు కాంగ్రెసువారో ఎవరువారో నిర్ణయించగలస్థితిలో ఇక్కడి కాంగ్రెసు నాయకులు లేనందున చర్య తీసుకోబడవలసిన వారి పేరితా ఈ రోజుకూడా పూర్తిగా తయారు కాలేదు.

పోటీచేస్తున్న ఇండిపెండెంట్లలో కాంగ్రెసు వారు ఎవరో కనుక్కోవడానికి ఇక్కడి పి. సి. సి. కార్యాలయం వారు జిల్లాలకు ప్రశ్నావళి పంపి వీరి తెలుసుకోవాల్సిన ఏర్పాటు ఏర్పరిచింది.

రాష్ట్రంలోని ఇరవైఒక్క జిల్లాలలో కలసి డజనుకు అటు వంటి మంది ఇండిపెండెంట్లు పోటీ చేస్తున్నారు.

పేరు దాదాపు రెండువందల మంది "పోల్చుకోగల తిరుగుబాటు కాంగ్రెసువారు" పుంజుకోవడానికి శ్రీ ఇస్మాయిల్ విన్న అన్నప్పటికి ఈరోజుకూడా "తిరుగుబాటుదారుల"ను ఇక్కడి కాంగ్రెసు నాయకులు పోల్చుకోలేక పోతున్నారు

పలువురు నాయకులు "తిరుగుబాటుదారుల" జాబితా ఇవ్వమనగా నల్గొండ జిల్లాలో ఒక అధికార కాంగ్రెసు అభ్యర్థినే "తిరుగుబాటుదారు జాబితాలో" చేర్చి ఇచ్చారు. ఒక పీసీసీ కాంగ్రెసు నాయకుడు తనకు తానే తప్పు చెబుతూ గ్రహించి సర్దుబాటు చేయకపోతే అధికార కాంగ్రెసు అభ్యర్థినే ఆశ్రయిస్తాడు బహిష్కరించే ప్రమాదం జరిగివుండే దని తెలుస్తుంది.

పాకిస్తాన్‌తో రక్షణ ఒప్పందానికి పీకింగ్ తిరస్కృతి

అయితే ఇప్పుడు వాషింగ్టన్‌తో ఒడంబడికను పునరుద్ధరించుకొనడానికి భుట్టో ప్రయత్నం

సంధులకన్నా మైత్రి ప్రయోజనాలు సత్సంబంధాలకు ప్రధానమని చైనా చెప్పినదట

న్యూయార్క్, ఫిబ్రవరి 13—

అమెరికా, పాకిస్తాన్‌ల మధ్య ద్వైపాక్షిక ఒప్పందాన్ని పునరుద్ధరించుకొని పటిష్ఠంచేయాలని తాను అభిలషిస్తున్నట్లు నిక్సన్ ప్రభుత్వానికి ప్రెసిడెంట్ భుట్టో తెలియజేశారు. 1967 లో ఒప్పందాన్ని అమెరికా రద్దు చేసుకున్నది.

తాను పీకింగ్ బయలుదేరడానికి ముందు, పీకింగ్‌లో చైనా నాయకులతో చర్చలలోను చైనాతో రక్షణ ఒప్పందం చేసుకొనాలని కోరుతున్నట్టు తాను సూచించానని అయితే, అందుకు వారు సుముఖత చూపలేదని కూడా భుట్టో ధృవీకరించారు.

"న్యూయార్క్ టైమ్స్"కు చెందిన ప్రముఖ జర్నలిస్టులేబ్రూరికు రాబల్పిండిలో ఇచ్చిన ఇంటర్వ్యూలో భుట్టో ఈ విషయాలు చెప్పారు "న్యూయార్ టైమ్స్" పత్రిక నేడు ఈ విషయాన్ని మొదటి పేజీలో ప్రచురించింది.

ప్రెసిడెంట్ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఈ ఒప్పందం నిక్సన్ ప్రభుత్వానికి చికాకు కలిగించని విషయంలో ఈ ద్వైపాక్షిక విషయంపై అమెరికాతో సంప్రదాలు జరపడానికి భుట్టో తన సంసిద్ధతను తెలియజేశారు.

పీకింగ్ బయలుదేరడానికి ముందు చైనాతో రక్షణ ఒప్పందం చేసుకొనే విషయంపై తాను పీకింగ్ నాయకులకు సూచించానని, పీకింగ్‌లో చర్చలలోకూడా తాను ఈ సూచన చేశానని భుట్టో ధృవీకరించారు. అయితే, ఈ సూచనకు చైనా తన సుముఖతను తెలియజేయలేదని రక్షణ ఒప్పందంకంటె ఉభయులకు ఆసక్తికరమైన అంశాలను గురించి చర్చించామని అయన చెప్పారు.

పీకింగ్‌లో తాను జరిపిన చర్చలను గురించి మొదటిసారిగా వెల్లడిస్తూ రక్షణ ఒప్పందం గురించి చైనా నాయకులు తాను సూచించినప్పుడు తమకు మరొక తమ్ముడు దేశం సోవియెట్ యూనియన్‌తో రక్షణ ఒప్పందం కలదని, అయితే అది ఇప్పుడు ఎస్థితిలో వున్నదో అందరికీ తెలిసినదేనని అన్నారు. అందువల్ల తమకు రక్షణ ఒప్పందాలవల్ల ఆసక్తి లేదని, దాని కంటె ఉభయుల ప్రయోజనాలను కాపాడుకొనడానికి సంప్రతింపులు అవసరమని ఇది ఒప్పందాల కంటె పాణి ఈ సభలో ప్రసంగిస్తారు.

సందర్భంలో జరపవలసిన తొడ్పాటుగురించి చర్చించారని అయన చెప్పారని అన్నారు.

ప్రెసిడెంట్ నిక్సన్ పీకింగ్ పర్యటించినప్పుడు భారత ఉపఖండంలో పరిస్థితుల దృష్ట్యా సందర్భంలో "ఇండియా ఉద్దేశాలు, చర్యలు" ప్రస్తావనకు రావచ్చునని ఒక ప్రశ్నకు భుట్టో జవాబు చెప్పారు.

ఇండియా, రష్యాలపై భుట్టో విసుర్లు

ఇండియా, సోవియెట్ యూనియన్‌లను భుట్టో తీవ్రంగా విమర్శించారు. మాస్కో ప్రోత్సాహంతో ఇండియా దురాక్రమణ ధోరణులవల్ల ప్రమాదం ఏర్పడగలదని అయన చెప్పారు.

అందువల్ల చైనా, అమెరికాలు సమష్టిగా పాకిస్తాన్‌కు అండదండవలసిన అవసరత కలదని అయన అన్నారు.

దుబాయిలో ఇంటర్వ్యూపై సుల్జెంబెర్గర్ వ్యాఖ్యానాన్ని ఆ పత్రిక విడిగా ప్రచురించింది సుల్జెంబెర్గ్ ఇలా వ్యాఖ్యానించారు:

"పాక్. పాకిస్తాన్. ప్రయోజనాలు ఒకటే, ఇండియావల్ల వారిరువురూ తమ వైషమ్యాన్ని పెంచుకొంటూ అధికార ప్రాబల్యం కోసం ఆగ్రాత్మాల మధ్య జరుగుతున్న పోటీ. సోవియెట్ యూనియన్‌ను అనియాకు దూరంగా వుంచాలని ప్రయత్నిస్తున్నారు. భుట్టో దాన్ని దృష్టిలో వుంచుకొని పీకింగ్‌తో ఒక ఒప్పందం చేసుకొనాలని యత్నించారుకాని అది విఫలమైంది. అయితే వాషింగ్టన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకొనడానికి భుట్టో ఇప్పుడు ఎదురు చూస్తున్నాడు."

అసెంబ్లీ ఎన్నికలు:

రాజస్థాన్, కాశ్మీర్‌లలో కాంగ్రెసు తిరుగుబాటుదారులు

జైపూరు, ఫిబ్రవరి 13—

రాజస్థాన్ విధానసభ ఎన్నికలలో దాదాపు 20 మంది కాంగ్రెసు వాదులు ఇండిపెండెంట్లుగా పార్టీ అధికార అభ్యర్థులతో పోటీచేస్తున్నారు.

వారిలో పదకొండుమంది ప్రస్తుత శాసనసభ్యులు ముగ్గురు మాజీ ఎం. ఎల్. ఎ. లు వున్నారు.

తిరుగుబాటుదారులలో విధానసభ స్పీకర్ శ్రీ కిరంలాల్ జాత్ ఆదర్శ ప్రముఖులు. ఈయన ఉదయపూరు జిల్లాలో తన సొంత జిల్లాకు చెందిన మారి నుంచి ఇండిపెండెంట్‌గా తిరిగి పోటీచేస్తున్నారు.

ఈయనతో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సుందర్ లాల్ బెహాని, మరి నల్గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

తిరుగుబాటుదారులలో శ్రీ గోకుల్ ప్రసాద్ శర్మ (బికానేర్). శ్రీ దీప్‌చంద్ సంగానీ (పలోడి). శ్రీ దాయానాథ్ (మక్రానా) వున్నారు. శ్రీ దాయానాథ్ క్రిందటి సంవత్సరం పోటీలాల హరిజనులపై అత్యాచారం జరిపిన కేసులో నిందితుడుగా వున్నారు. ఈయన కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి గౌరి పునిమాతో పోటీ చేస్తున్నారు.

పంజాబ్‌లో 11 మంది నామినేషన్‌ల తిరస్కృతి

చండీగఢ్, ఫిబ్రవరి 13— పంజాబ్‌లో మార్చి 11 వ తేదీ జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పోటీచేయడానికి నిర్ణయించిన పదకొండుమంది అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలు చేసినవని పరిశీలనలో తిరస్కరించడం జరిగింది. ఇక్కడికి అందిన సమాచారం తెల్పుతున్నది

మరిమూడు నామినేషన్ లపై రేపు నిర్ణయాన్ని తీసికొంటారు మొత్తం రాష్ట్రంలో 848 నామినేషన్ లు వచ్చాయి.

1967 సార్వత్రికం ఎన్నికలలో 881 మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు. అప్పుడు 15 నామినేషన్ లు తిరస్కృతి పైనాయి. ఈసారి నామినేషన్ల ఉపసంహరణకు రేపు ఆఖరోజు.

కాశ్మీర్‌లో ముగ్గురు తిరుగుబాటుదార్ల పోటీ

శ్రీనగర్, ఫిబ్రవరి 13 — కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలలో ముగ్గురు ప్రస్తుత శాసనసభ్యులు కాంగ్రెసు పార్టీ అధికార అభ్యర్థులతో పోటీచేస్తున్నారు. వారిపేర్లు ఇవి. శ్రీ జి ఎం. వానీపోరామీ (లోలాబ్). మాస్టర్ సోనాలా (రాజ్‌పోరా). శ్రీ ఎం. ఎస్. తంత్రి (కుప్వారా). ఈ ముగ్గురు సభ్యులు 1967 జనవరి ఎన్నికలలో పోటీ లేకుండా ఎన్నికైనవారే.

ఇంతవరకు తిరుగుబాటుదార్లపై కాంగ్రెసు పార్టీ ఎట్టి చర్య తీసికొనలేదని అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

మొత్తం 60 మంది కాంగ్రెసు ఎం ఎల్. ఎ. లలో 23 మందికి ఈసారి పార్టీ టిక్కెట్లు ఇవ్వలేదు.

ఉక్కు శాఖ మంత్రికి ఎలెక్షన్ కమిషనర్ విజ్ఞప్తి

న్యూఢిల్లి, ఫిబ్రవరి 13— ఢిల్లీలో మార్చి 11 వ తేదీన ఎన్నికలు జరిగేవరకు జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థకు చెందిన దాదాపు 400 మంది ఉద్యోగులను ఢిల్లీనుంచి హైదరాబాద్‌కు బదిలీచేయడాన్ని వాయిదా వేయవలసిందిగా ఉక్కు శాఖ మంత్రి శ్రీ మోహన్ కుమారమంగలానికి చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

హిమపాతంవల్ల 2343 మంది మరణం

—ఇటలీలో దుర్ఘటన

రోమ్ (ఇటలీ), ఫిబ్రవరి 13—

ఉత్తర ఇటలీలో నిన్న మంచుతుపాను ఫలితంగా రెండు బ్రహ్మాండమైన మంచుగడ్డలు విరిగిపడడంవల్ల 17 మంది సైనికులతోపాటు 2343 మంది మరణించారు.

ఇటలీ, స్విట్జర్లాండ్ సరిహద్దులలో మంచు తీగెగడ్డ విరిగిపడిన దుర్ఘటనలో ఏడుగురు సైనికులు మరణించారు. అయిదుగురు సైనికులు చోట మంచు విరిగిపడినందున ఆరు సజీవంగా మంచుముక్కలనుంచి వెలికి తీయబడ్డారు.

ఇటలీ, ఆస్ట్రియా సరిహద్దులలో ఒక సైనికులు విహారంలోనికి పోయారు.

హైదరాబాద్‌లో శ్రీ సంజీవయ్య జన్మదినోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13— అఖిలభారత కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య 61వ జన్మదినోత్సవం రేపు సాయంత్రం గాంధీభవన్‌లో జరుగుతుంది.

ఈ ఉత్సవంలో అధ్యక్షత వహించాలని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ, అల్పసంఖ్యాక వర్గాల విభాగం అధ్యక్షుడు శ్రీ రహమాన్ నేడొక ప్రకటన చేశారు.

ఉత్సవ కార్యక్రమాలు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరుగుతాయి.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి హార్టికల్చర్ శాఖ మంత్రి శ్రీ మూర్తిరాజు పి. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణ ఈ సభలో ప్రసంగిస్తారు.

రాష్ట్రంలో ప్రధాని పర్యటన కార్యక్రమం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వచ్చే బుధవారం, గురువారం రాష్ట్రంలో పర్యటించే సందర్భంలో నాగార్జునసాగర్, వరంగల్ వద్ద బహిరంగ సభలలో ప్రసంగిస్తారు.

నేడిక్కడ విలేకరులతో అధికార కార్యక్రమాన్నిబట్టి ఫిబ్రవరి 16వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు ఇక్కడికివచ్చి సాయంత్రం 4 గంటలకు నాగార్జునసాగర్ బహిరంగ సభకు వెళ్తారు.

సాయంత్రం 6 గంటలకు నాగార్జునసాగర్ వద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

ఆ రాత్రి అక్కడ ఉంటారు. 17 వ తేదీ ఉదయం వరంగల్ బయలుదేరి వెళ్తారు. ఉదయం 9 గంటలకు వరంగల్ వద్ద బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తారు.

మా తండ్రి శ్రీ చింతా సుబ్బారావుగారు

వి. 8-2-72 వ తేదీ సాయంత్రం 6 గంటలకు మా తల్లిగారిని, సోదరీ సోదరులను, సమ్మా, బంధుమిత్రులను దుఃఖసముద్రంలో ముంచి స్వర్గస్థులైనారు.

ది 17-2-72 వ తేదీ గురువారము పెనకర్ర చికిత్సాలయలో మా స్వగృహంలో జరుపబడును

చింతా పూర్ణచంద్రరావు,
చింతా రత్నశేఖరరావు.

ప్రతి చిన్న విషయానికి చదువులుమానివేయటం ఎక్కడైనా విద్యార్థులకు కేవలం ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ విజ్ఞప్తి చేసినట్లు తిరువేంద్రం వార్త.

విమాన ప్రయాణాలకు కన్సెషన్ చార్జీలు

విశాఖపట్నంనుంచి ఎయిర్ ఇండియా సంస్థ అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 13 — విమాన ప్రయాణికుల వృద్ధిని అక్షాంధరవికి ఎయిర్ ఇండియా సంస్థ విమాన ప్రయాణాలకు కన్సెషన్ చార్జీల సౌకర్యం కల్పిస్తున్నట్లు సంస్థకు చెందిన భారత నేపాల్, పసిఫిక్, బంగ్లాదేశ్ ప్రాంతాల రీజినల్ మేనేజర్ శ్రీ కె. కె. మీనన్ నిన్న ఇక్కడ వత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

శ్రీ మీనన్ రెండురోజులపాటు ఇక్కడ పర్యటించిన తర్వాత నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియచేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలకు విదేశాలకు వెళ్ళే ప్రయాణికుల సంఖ్యను పెంచడానికి తీసుకోనవలసిన తర్యలను మాచింద-కి ఒక సమీక్షక బృందాన్ని ఈ సంవత్సరం దేశంలోని అయా ప్రాంతాలకు పంపుతున్నట్లు ఆయన తెలిపారు.

ఎయిర్ ఇండియా సంస్థ విశాఖపట్నంలో ఒక కార్యాలయాన్ని కొత్తగా ఏర్పాటు చేసినట్లు శ్రీ ఎస్. రాధాకృష్ణన్ ఇక్కడ వుండి కోస్తా జిల్లాలకు సంబంధించిన విషయాలను చూస్తారని శ్రీ కె. కె. మీనన్ చెప్పారు. హైదరాబాద్‌లోవున్న జిల్లా మేనేజర్ శ్రీ ఎస్. రామచంద్రన్ తెలంగాణా, రాయలసీమ జిల్లాలకు సంబంధించిన విమాన ప్రయాణికుల అవసరాలను గమనిస్తుంటారని ఆయన పేర్కొన్నారు.

విమాన ప్రయాణాలకు కన్సెషన్ చార్జీల సౌకర్యం కల్పించడంవల్ల రాష్ట్రంలోని విమాన ప్రయాణికుల సంఖ్య ఇతోధికంగా పెరగడానికి అవకాశం ఎప్పుడుతుందని శ్రీ మీనన్ తెలిపారు. ఈ రాష్ట్రంనుంచి ఎయిర్ ఇండియా సంస్థకు మంచి ఆదాయం సమకూరగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎయిర్ ఇండియా సంస్థకు ఇప్పుడు దేశం మొత్తంమీద గుజరాత్ రాష్ట్రంనుంచి అధిక ఆదాయం సమకూరుతున్నదని తర్వాత వరుసగా ఆదాయంచేస్తే రాష్ట్రాలు వంటివి, తమిళనాడు, మైసూరు, కేరళ రాష్ట్రాలు అని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు వస్తున్న ఆదాయం పెరగడానికి అందుబాటులో వున్న అవకాశాలు వనరులను గురించి ప్రస్తావించి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎయిర్ ఇండియా సంస్థకు అందుకున్న ఆదాయం పెరుగుదలకు తీసుకోనబోయే తర్యలను వివరిస్తూ అమెరికా లేక యూరప్ దేశాలలో అధ్యయనం చేస్తున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులు. దూరదేశాలలో వున్నతమ బిడ్డలను చూచి రావడానికి విమాన ప్రయాణ సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంలో ఎయిర్ ఇండియా సంస్థ వున్నదని అవిధంగా దూర దేశాలలో వుండి చదువుకొంటున్న తమ బిడ్డలను చూడ కోరువారికి (విద్యార్థుల తల్లిదండ్రులు) విమాన ప్రయాణాలకు పాస్‌పోర్టులు సంపాదించి పెట్టడంతో పాటు వారు విదేశాలలోవున్న సమయంలో వారికి లాడ్జింగ్ సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. ఇంతవరకు విమానాలలో ప్రయాణించని వారికి విమాన ప్రయాణాల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

విమాన ప్రయాణికులకు కొత్తగా కల్పిస్తున్న కన్సెషన్ చార్జీల సౌకర్యం గురించి ఆయన ఒకవేళ ఇప్పుడు అమలులోవున్న వున్న చార్జీలకన్నా సుమారు 30 శాతం మేరకు తగ్గి వుంటాయన్నారు.

అమెరికాకు తీసుకువెళ్ళిన ప్రయాణికుల వద్ద ప్రత్యేక ఎక్స్‌కర్షన్ చార్జీలు వసూలు చేయడం జరుగుతుందని, ఇటీవల ఒక రాష్ట్రపుత్రికి బృందాన్ని నాపికి నుంచి అమెరికాకు తీసుకెళ్ళడం జరిగిందని శ్రీ కె. కె. మీనన్ పేర్కొన్నారు. దక్షిణాలైన రీతులను తీసుకెళ్ళడం జరిగిందని అమెరికాకు తీసుకువెళ్ళడం జరిగిందన్నారు.

ఎయిర్ ఇండియా సంస్థ ఢిల్లీ-డాకా సర్వీసును ప్రారంభించిందని ఈ సర్వీసుకు బంగ్లాదేశ్ నుంచి ప్రోత్సాహం లభించగలదని ఆయన చెప్పారు. మరో రెండు జంబో విమానాలను ఎయిర్ ఇండియా సంస్థ అమెరికానుంచి తెప్పిస్తుందని. వీటిలో ఒకటి మార్చిలోను, రెండవది ఏప్రిల్‌లోను అందుతాయని అన్నారు. ఇవి అందినతర్వాత సంస్థ ఆధీనంలో రెండు జంబో విమానాలు వుంటాయన్నారు. కొత్తగా అందే ఈ జంబో విమానాలు వారానికి ఏడుసార్లు అమెరికాకు వెళతాయని. వీటిలో ప్రయాణించేవారి సంఖ్య ఇప్పటికన్నా రెట్టింపు కాగలదని ఆయన పేర్కొన్నారు.

ఈ విమానాలలో మధ్య ప్రాచ్య, యూరప్ దేశాలకు వెళ్ళే ప్రయాణికులసంఖ్య కూడా అధికం కాగలదని అన్నారు. జంబో విమానాలు ఇంగ్లండ్ మీదుగా యూరప్ దేశాలకు వెళతాయన్నారు. లండన్‌కు వెళ్ళే ఇతర సర్వీసు విమానాలు మధ్యప్రాచ్యం, యూరప్ దేశాలకు వెళతాయన్నారు.

వారానికి రెండు విమానాలు పై మార్గాలలో నడుపుతాయని అన్నారు. వారానికి అయిదు సర్వీసు విమానాలు బోయింగ్, మూడు విమానాలు నైరోబీకి, ఒక విమానం ఆస్ట్రేలియా, సింగపూరు, కౌలాలంపూర్, ఆకర్షాలకు మూడు విమానాలు వెళతాయని శ్రీ మీనన్ చెప్పారు.

ఎయిర్ ఇండియా సంస్థ సౌత్ ఇండియా కాంప్ మేనేజర్ శ్రీ కె. దరియన్ మాట్లాడుతూ సంస్థకు తమిళనాడు, మైసూరు రాష్ట్రాలకు మంచి ఆదాయం వస్తున్నట్లు తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల నుంచి ఇప్పుడు అందుతున్న ఆదాయం ఆరేండు రాష్ట్రాల ఆదాయాన్ని త్వరలోనే మించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

వత్రికా ప్రతినిధులు గోష్ఠిలో శ్రీయుతులు ఎస్. రామచంద్రన్, ఎస్. రాధాకృష్ణన్ కూడా పాల్గొన్నారు.

ఫ్రాన్స్‌నుంచి ముగ్గురు రష్యన్ దౌత్యోద్యోగుల బహిష్కరణ

గూఢచారి చర్యల కారణంగా జరిగినట్లు ఫ్రెంచి పత్రిక "ఫ్రాన్స్‌సాయిర్" వెల్లడి

పారిస్, ఫిబ్రవరి 13 —

పారిస్‌లోని రష్యా ఎంబసీకి చెందిన ముగ్గురు సోవియెట్ దౌత్యోద్యోగులను ఫ్రాన్స్‌నుంచి బహిష్కరించారు.

ఈ విషయాన్ని "ఫ్రాన్స్‌సాయిర్" వార్తా వత్రిక వెల్లడించింది.

ఈ ముగ్గురు ఉద్యోగులు సోవియెట్ గూఢచారి శాఖ కె.జి.బి. సభ్యులని ఈ వత్రిక ప్రత్యేక అంతర్జాతీయ గూఢచార్యవర్గాలను ఉదహరిస్తూ వ్రకటించింది.

దౌత్యోద్యోగులలో ఒకరైన అలెక్సీ క్రోక్ కె. జి. బి జనరల్ అని ఈ వత్రిక వ్రాసింది. ఈయన పారిస్ ఎంబసీలో తృతీయ స్థానంలో వున్నారు.

గత సంవత్సరం సోవియెట్ గూఢచారి లియానిడ్ సోవియట్ కార్యాలయంనుంచి పడి పడి వట్టిమదేశాలప్పుడు చేరిపోవడానికి, ఇప్పటి బహిష్కరణ తర్యకు సంబంధం వున్నట్లు చెప్పబడుతున్నది.

లియానిడ్ కడదిన వేషంలో ఎనిమిది రోజుల క్రితం నుంచి 105 మంది సోవియెట్ దౌత్యోద్యోగుల బహిష్కరణకు దారితీసిన సమాచారాన్ని వెల్లడించి వున్నాడు.

యూరప్‌లోని కె. జి. బి. గూఢచారులు పేర్లను లియానిడ్ వట్టిమ దేశాల గూఢచారి అధికారులకు అందజేశాడని 'ఫ్రాన్స్ సాయిర్' వత్రిక వెల్లడించింది.

హైకోర్టులకు త్వరలో అదనపు జడ్జీలు

నియమిస్తామని కేంద్ర మంత్రి శ్రీ గోఖలే వెల్లడి

కొచిన్, ఫిబ్రవరి 13 — విల్ల ఉన్న కేసులను పరిష్కరించడానికి కేసులను త్వరగా పరిష్కరించడానికి ఎక్కువ మంది జడీలను నియమించడం ద్వారా వివిధ రాష్ట్రాల హైకోర్టులను త్వరలో పటిష్టం చేయడం జరుగుతుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్రాలలో ఎనిమిదో రోజుల పాటు పర్యటించిన తరువాత బెంగుళూరుమీదుగా హైదరాబాద్ వెళుతూ. ఇక్కడ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ గోఖలే ఈ విషయం చెప్పారు.

కేరళ హైకోర్టు బెంచిని త్రివేంద్రంలో ఏర్పాటుచేసే విషయం గురించి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రతించిన తరువాత కేంద్రం ఎటోలిస్తున్నదని. త్వరలో నిర్ణయం జరుగుతుందని ఆయన చెప్పారు.

గూడ్సు రైలుకు ప్రమాదం

హుబ్లీ సమీపంలో రైళ్ళ రాకపోకలకు అంతరాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 13 — దక్షిణ మధ్య రైల్వేలోని హుబ్లీ డివిజన్‌కు చెందిన బోలావాడి - గదగ్ మీటర్ గేజ్ సెక్షన్‌లో బసవనబగెవాడి, అల్మట్టి స్టేషన్ల మధ్య నిన్న ఉదయం ఎనిమిది గంటలకు ఒక గూడ్సు రైలుకు ప్రమాదం జరగగా, పది హేడు వ్యాగన్లు పట్టాలు తప్పిపోయినట్లు ఆ ప్రాంతంలో వారాలు రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగినట్లు తెలియవచ్చింది.

ఈ ప్రమాదంలో ఎవరు గాయపడలేదు. హుబ్లీనుంచి డివిజనల్ అధికారులు హుటాహుటిన ప్రమాదస్థలికి వెళ్ళారు. ప్యాసింజర్ రైళ్ళ ప్రయాణాలకు తగు ఏర్పాట్లు జరిగాయి. కొందరు ప్రయాణికులను బస్సుల ద్వారా చేరవేశారు. ప్రమాద కారణాన్ని గురించి దర్యాప్తు సాగుతున్నది.

శ్రీ ఆదిరాజు ప్రజాసమితి అధికార అభ్యర్థి

కార్యదర్శి శ్రీ నారాయణరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 — స్థానిక సంస్థలకు శ్రీ ఆదిరాజు వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా వాస్తవ్య నియోజకవర్గంలో ప్రజాసమితి అధికార అభ్యర్థి అని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జి. నారాయణరావు నేడొక ప్రకటనలో తెలియచేశారు.

శ్రీ వెంకటేశ్వరరావును గురించి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరికి, రిటర్నింగ్ ఆఫీసర్‌కు తెలియచేసినప్పటికి ఆయనకు "రెండు ఆకుల" ఎన్నిక చిహ్నాన్ని కేటాయించకుండా "ఇండిపెండెంటు"గా పరిగణించడం తమకు విస్మయం కలిగించిందని శ్రీ నారాయణరావు అన్నారు.

ప్రముఖ వ్రత్యేక రాష్ట్రవాది అయిన శ్రీ వెంకటేశ్వరరావు ప్రజాసమితి వ్యవస్థాపక సభ్యులలో ఒకరని. ఉద్యమం సందర్భంలో పెక్కు కష్టనష్టాలకు గురిఅయారని శ్రీ నారాయణరావు తమ వ్రకటనలో పేర్కొన్నారు.

"ఆంధ్రప్రదేశ్‌లో జనసంఘ్ విజయావకాశాలు"

శ్రీ బాజ్‌పాయ్ అంచనా

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13 — ఆంధ్రప్రదేశ్, మైసూరులలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీకి "విజయావకాశాలు" ఎక్కువగా వున్నాయని జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ బాజ్‌పాయ్ మొన్న ఇక్కడ చెప్పారు.

ఈ రెండు రాష్ట్రాలలో ఎనిమిది రోజుల పర్యటన అనంతరం తిరిగి వచ్చిన సందర్భంగా ఆయన ఈ అంచనా వేశారు.

"ఈ రెండు రాష్ట్రాలలో మా పార్టీ బలం బాగా పెరుగుతున్నదని" అన్నారు.

ఫిబ్రవరి 14 వ తేదీ ప్రెసిడెంట్ నిక్సన్‌తో ఆండ్రే మాల్రో భేటి

వాషింగ్టన్, ఫిబ్రవరి 13 — సోమవారం నాడు ప్రెసిడెంట్ నిక్సన్‌ను కలుసుకున్నపుడు ఫ్రెంచ్ మాజీ మంత్రి ఆండ్రే మాల్రో చైనా నాయకులను గురించి వివరించగలరని తెలుస్తున్నది.

మాల్రోతో మామూలు తర్యలు జరపడమే కాకుండా నిక్సన్ సోమవారం రాత్రి ఆయనకు విందు చేయనున్నట్లు వ్రకటించారు.

ఈ విందుకు విదేశాంగ మంత్రి విలియం రోజర్స్, ప్రెసిడెంట్ సలహాదారు హెన్రీ కిసింజర్ వలె ఇతర నాయకులు హాజరవుతారు.

మాల్రో వ్రాసిన స్వీయ చరిత్ర "యాంటి మెమాయిర్స్" గురించి నిక్సన్ మొన్నవత్రికా గోష్ఠిలో వ్రకటించారు.

మూడు దశాబ్దాలుగా మావోను ఎరిగిన 70 ఏళ్ళ మాల్రో, నిక్సన్ పీకింగ్ యాత్ర సందర్భంలో మావో అమెరికా వ్రతినిధి బృందం గురించి అడగవచ్చునని ఈ వారారంభంలో పారిస్‌లో జోస్యం చెప్పారు.

మాల్రో 1965లో మావోను కలుసుకున్నారు.

మావో విజ్ఞప్తికి నిక్సన్ అనుకూలంగా సమాధానం చెప్పకపోతే చర్చలు మామూలు ధోరణిలో నడుస్తాయని కూడా పేర్కొన్నారు.

"మార్షల్ లా తొలగించాలి"

పాకిస్తాన్ జమాయిత్ ఇస్లామి పార్టీ అధ్యక్షుని సూచన

కరాచి, ఫిబ్రవరి 13 — మార్షల్ లా తొలగించాలని పాకిస్తాన్ జమాయిత్-ఇ-ఇస్లామి అధ్యక్షుడు అమీర్ మౌలానా అబ్దుల్ అలీ మవుడూద్ కోరారు.

ప్రజాస్వామ్యం పునరుద్ధరణ జరగకపోతే పాకిస్తాన్ ఇంక రెండు మూడు సంవత్సరాలుకూడా మనగలదని ఆయన అన్నారు.

లాహోర్‌లో తమ పార్టీ సభ్యులు సమావేశంలో ప్రసంగిస్తూ. తూర్పు పాకిస్తాను నుంచి తుట్టో గుణపాఠం నేర్చుకొనాలని ఆయన సూచించారు.

బెంగుళూరుకు చెందిన సువర్ణ ఫుడ్ దాస్ క్రీడాకారుడు

శ్రీ జోసెఫ్ శుక్రవారం నాడు మరణించారు.

నవలల రచనలలో రచయిత్రుల కృషి

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి హర్షం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 — తెలుగులో నవలలు, కథలు వ్రాయడానికి మహిళలు ముందుకు వస్తున్నారు. మహిళల సమస్యలు, సాంఘిక సమస్యలను చిత్రీకరిస్తూ ఆ నవలలు వస్తున్నాయి, ఇవి చాలమంచి మార్పు అని ఉత్తరప్రదేశ్ గవర్నర్, రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి హర్షం వ్రకటించారు.

సాహిత్య అకాడమివారు నిర్వహిస్తున్న "తెలుగు నవల శతవార్షికోత్సవాలకి గత సాయంత్రం డాక్టర్ గోపాలరెడ్డి వ్రారంభోత్సవం చేశారు.

గత శతాబ్దమునకు, ఇప్పటికి సామాజికంగా ఎంతో మార్పు వస్తున్నది. ఆ మార్పులను చిత్రీకరిస్తూ ఇంతవరకు తెలుగులో పదివేల నవలలు వచ్చాయని అంటున్నారు. ఇది చాల హర్షించదగిన విషయమన్నారు డాక్టరు గోపాలరెడ్డి.

తెలుగు సాహిత్యంలో ఎన్నో వ్రక్రియలు వున్నాయి. అందులో నవల తెలుగు దేశంలో ముందుకు వచ్చిన వ్రక్రియ. అందువల్ల దాని పుట్టుపూర్వోత్తరాలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటుచేయబడిందని డాక్టరు గోపాలరెడ్డి పేర్కొన్నారు.

శ్రీ అక్కిరాజు రమాపతిరావు "తొలి తెలుగునవల" అన్న అంశంపై ప్రసంగించారు.

ఈ సందర్భంగా నవలా రచయితలుగా శ్రీయుతులు నోరి నరసింహశాస్త్రి, జి. వి. కృష్ణారావు మహీధర, రామమోహనరావులను డాక్టరు గోపాలరెడ్డి సన్మానించారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ గుడిపాటి వెంకటచలం పథకు రాలేకపోయారు.

అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం చెప్పారు.

గోల్పారా జిల్లానుంచి బంగ్లా శరణార్థుల తరలింపు సమాప్తం

గౌహతి, ఫిబ్రవరి 13 — గోల్పారా జిల్లాలోని బిజనీ, పిచారి శిబిరాలలోవున్న బంగ్లాదేశ్ శరణార్థులను స్వదేశానికి తరలించడం పూర్తి అయింది.

ఈ రెండు శిబిరాలను నిన్న మూసివేసినట్లు ఇక్కడకు అందిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఈ రెండు శిబిరాలలో పదివేలమంది శరణార్థులు తలదాచుకున్నారు.

ఉత్తర అర్కాట్ జిల్లాలోని మూడు మాజీ సైనికుల సంఘాలు కలసి సమష్టి సమావేశనా మంచలిగా ఏర్పడినవి.

చైనాలో అల్పసంఖ్యాక వర్గాల అగచాట్లు

ప్రభుత్వం అణచివేతచర్యలకు నిలువలేక రష్యా, మంగోలియాలకు పలాయనం

మాస్కో, ఫిబ్రవరి 13 —

చీనా ప్రభుత్వం అణచివేత చర్యలకు తట్టుకొనలేక చైనాలోని పలువురు అల్పసంఖ్యాక వర్గాలవారు తీవ్రమైన ఆంక్షలను కూడా లెక్కచేయకుండా సోవియెట్ యూనియన్, మంగోలియాలలోనికి పారిపోయి వస్తున్నారు.

వీరు తండోపతండాలుగా వస్తూ రష్యా, మంగోలియాలలో శరణువేడుతున్నారని సోవియెట్ ప్రభుత్వ వత్రిక "ఇజ్వెస్తియా" వెల్లడించింది.

చైనాలోని అల్పసంఖ్యాక వర్గాలవల్ల మావో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఇజ్వెస్తియాలో ఒక వ్యాసంలో తీవ్రంగా విమర్శించారు.

పీకింగ్ ప్రభుత్వం దర్యాప్తు బెంగాలీల వల్ల పాకిస్తాన్ ప్రభుత్వం అనుసరించిన పద్ధతికి ఏమాత్రం తీసిపోనని ఈ వ్యాసంలో వర్ణించారు.

ఎకువన్నర కోట్ల తూర్పు బెంగాల్ ప్రజల అభీష్టాలకు, ఆశయాలకు వ్యతిరేకంగా చైనా నాయకత్వం ప్రదర్శించిన విధానం, తమ దేశంలోని అల్పసంఖ్యాక వర్గాలవల్ల చైనా అనుసరిస్తున్న విధానం విమర్శించారు. చైనా నాయకుల ప్రాంతీయ దురభిమానాన్ని ఈ వ్యాసం బట్టబయలు చేస్తున్నదని ఈ వత్రిక విమర్శించింది.

చైనా తమ దేశంలోని అల్పసంఖ్యాక వర్గాలవల్ల జరుపుతున్న అణచివేత తర్యలకు తూర్పు బెంగాలీ ప్రజలవల్ల పాకిస్తాన్ ప్రభుత్వం గైకొన్న అత్యాచారాలకు తేడా ఏమీ లేదని ఇజ్వెస్తియా వ్యాసంలో వివరించారు.

చైనాలో తమ పరిస్థితి సుఖవంతంగా వుంటే అంతమంది అల్పసంఖ్యాకవర్గాలవారు ఇతర దేశాలకు శరణార్థులుగా పారిపోరని ఆ వత్రిక వ్యాసంలో పేర్కొన్నారు.

శ్రీ ఎన్. జి. కృష్ణారావు ప్రకటన

తెనాలి, ఫిబ్రవరి 13 — గుంటూరుజిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎన్. జి. కృష్ణారావు ఇలా తెలియజేస్తున్నారు:

"నేను దుగ్గిరాల నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి పోటీ చేయడానికి ఇండిపెండెంట్‌గా నామినేషను దాఖలు చేశాను. కాని, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ వెంకట్ సత్యనారాయణరావు (ఎం. పి.) లు కోర్కెను అమోదించి, 11 వ తేదిన సకాలంలో నేను అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నాను.

దక్షిణ వియత్నాంలో పెద్ద ఎత్తున విమాన దాడులు

గెరిల్లా చర్యల నిరోధానికి అమెరికా జెట్స్‌చే 24 గంటలలో 172 సార్లు బాంబింగ్

సైగాన్, ఫిబ్రవరి 13 —

గత 18 నెలలలో ఎన్నడు లేనంత పెద్ద ఎత్తున నిన్న అమెరికా విమాన దళాలు దక్షిణ వియత్నాంలో దాడులు జరిపినవి.

నానాటికి హెచ్చుతున్న గెరిల్లా కార్యకలాపాలను ఎదుర్కొనాలన్న ఉద్దేశంతో అమెరికా వైమానిక, నౌకాదళ జెట్ విమానాలు విమోచన ట్రంట్, ఉత్తర వియత్నాం స్థావరాలపైన, మార్గాలపైన 172 సార్లు బాంబులతో దాడిచేసినవి.

బి-2 బాంబర్ విమానాలు 12 సార్లు దాడిచేసినవి.

దక్షిణ వియత్నాంలో 1970 సెప్టెంబర్ 24 తరువాత అమెరికా వైమానిక దళాలు ఇంత పెద్ద ఎత్తున ఎన్నడు దాడిచేయలేదని అమెరికా సైనిక వ్రతినిధి ఒకరు చెప్పారు.

వైమానిక ప్రాంతం రాష్ట్రం క్వాంగ్ ట్రీలను, సెంట్రల్ హైలెండ్స్‌లోను వున్న స్థావరాలపై ఎక్కువగా దాడిజరిపినవి.

గత బుధవారం నుంచి నిన్నటి వరకు 350 దాడులు జరిగినవి.

అమెరికా వైమానిక దళం ఇంతగా హడావిడి పడుతున్నప్పటికి ఉత్తర వియత్నాం దళాల చర్యలు గురించి ఏమీ తెలియడం లేదు.

వియత్నాం యుద్ధంలో నష్టాలు

మాస్కో, ఫిబ్రవరి 13 — వియత్నాం యుద్ధంలో ఇంతవరకుదవివోయినవారుగాని, పతగాత్రులైన పౌరులుగాని 58 లక్షల మంది వుంటారని, 3,000 గ్రామాలు ధ్వంసమైనాయని "ప్రావ్దా" తెలిపింది.

"ప్రావ్దా" హనోయ్ విలేకరి ఒక వ్యాసంలో ఈ వివరాలు తెలిపాడు:

"సాత్విక" సంస్కరణల పేరుతో దక్షిణ వియత్నాంలో జరుగుతున్నది "హత్యాకాండ" అని ఆయన పేర్కొన్నారు.

లింకన్, జాన్సన్ విధానాన్నే రిచర్డ్ నిక్సన్ అనుసరిస్తున్నారని వ్రాశారు.

ఇప్పటికి అమెరికన్ దురాక్రమణ దాడుల చేతులో 4,000 విమానాలు, 2500 శతఘ్నులు, 1000 యుద్ధనౌకలు వున్నవని ఆయన వ్రాశారు.

వ్రతిరోజు దురాక్రమణదారులు హత్యలు చేస్తున్నారని అన్నారు.

ఇంతేకాదు చైనాలో ముఖ్యంగా దక్షిణ వియత్నాంలో అమెరికను 70 లక్షల టన్నుల బాంబులు, కాల్చివేయగల మూడేండ్లలోనే ఉపయోగించారని వ్రాశారు.

ఫ్రెంచి ఎం. పి.లకు చౌ-ఎన్-లై స్పష్టీకరణ

పారిస్, ఫిబ్రవరి 13 — వియత్నాం శాంతి ఒప్పందం విషయమై ఇతర ప్రపంచ రాజ్యాలతో కలిసి గ్యారంటీలు యివ్వడానికి చైనా సిద్ధంగా లేదని ప్రధాని చౌ-ఎన్-లై చెప్పారు.

ఇటీవలనే పీకింగ్ పర్యటించి వచ్చిన ఫ్రెంచి పార్లమెంటు సభ్యులకు ప్రధాని చౌ-ఎన్-లై ఈ విషయం చెప్పారు. పార్లమెంటేరియన్లు ఇక్కడికి తిరిగి చేరుకున్న సందర్భంగా ఈ విషయం తెలిపారు.

ఈ నెలాఖరులో పీకింగ్ పర్యటించనున్న అమెరికన్ ప్రెసిడెంట్ నిక్సన్‌తో వియత్నామ్ సమస్య గురించి చర్చించలేదనికూడా ప్రధాని చౌ-ఎన్-లై చెప్పారు.

తమ పీకింగ్ పర్యటనానుభవాల గురించి చెబుతూ ఫ్రెంచి పార్లమెంటేరియన్ల బృందం నాయకుడు, ఫ్రెంచి పార్లమెంటు విదేశాంగ వ్యవహారాల సంఘం అధ్యక్షుడు జీన్ డి ప్రోగ్లే ప్రధాని చౌ-ఎన్-లై తనకు ఇలా చెప్పారని అన్నారు.

"జినీవా ఒప్పందాలవల్ల జరిగిన మోసం"

చౌ-ఎన్-లై ఇలా అన్నారు:

"జినీవా ఒప్పందాలు అందరినీ మోసగించాయి.

"ఇంతవరకు యిచ్చిన అంతర్జాతీయ గ్యారంటీలు పూర్తిగా విఫలమైనాయి. అదొక కపటమైన ఎం. అందువల్ల ఎట్టి అంతర్జాతీయ గ్యారంటీలోనుంచైనా పార్లమెంటు దేని భావించదు."

సామాన్యుల అవసరాలు: శాసనాలు

నిరేన్‌దే వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 13 — స్వార్థపరుల అక్రమ విధానాలవల్ల కాని, లేదా సామాన్యుని అవసరాలు, ఆశలను న్యాయ వ్యవస్థ గుర్తించడానికి నిరాకరించినందువల్ల సామాన్యుల ప్రయోజనాలకోసం రూపొందించిన చట్టాలు నిష్ప్రయోజన మవుతున్నందుకు ఆటార్నీ జనరల్ శ్రీ నిరేన్ దే నిన్న వివరం వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ అలా అన్నారు.

ఆర్థిక సామాజిక ప్రగతి లేకుండా యథాతథంగా పరిస్థితి కొనసాగాలని కాంక్షించే స్వార్థపరుల దారిమళ్ళించే కావనాలకు వ్యాఖ్యానాలు చెప్పడంలో న్యాయ వ్యవస్థకు ప్రధానమైన పాత్రకలదని నిరేన్ దే ఉద్ఘాటించారు.

కేంద్ర న్యాయమంత్రి శ్రీ గోఖలే వివరణ

కేంద్ర న్యాయ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే తన అధ్యక్షోపన్యాసంలో న్యాయవాదులు, జడ్జీల సంఖ్య పెరిగినప్పటికి, కోర్టులు తమ ముందున్న వివాదాలను పరిష్కరించడంలో జాప్యం జరుగుతున్న కారణంగా ఉత్పన్నమైన పరిస్థితి తీవ్రరూపాన్ని దాల్చినట్లు, సామాన్యమానవుని దృష్టిలో న్యాయస్థానాలవల్ల గౌరవ విశ్వాసాలు సన్నగిలుతున్నట్లు తెలియజేశారు.

కోర్టు వ్యవహారాలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా, కారణాలు సమగ్రంగా వుండడమే కాక, కొంతకాలం వరకు కొత్తవాటి నిర్మాణాన్ని విరమింపచేయవలసిన అవసరంకూడా కనిపిస్తున్నట్లు ఆయన సూచించారు.

సాంఘిక సంస్కరణలను సమర్థంగా ప్రవేశపెట్టడానికి శాసనాలు ఒక సాధనం కావాలని శ్రీ గోఖలే వివరం చేశారు.

దనికుడైన కక్షిదారు తన వివాదం విషయంలో ప్రతిభావంతులైన న్యాయవాదుల సహాయాన్ని పొందుతుండగా, కర్థికులు, నిరక్షరాస్యులు అసౌకర్యాన్ని అనుభవించవలసి వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

200 అసెంబ్లీ స్థానాలు కాంగ్రెసుకు లభించే అవకాశం

నందికొట్కూరు సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 13 —

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి, ఇక్కడికి 42 మైళ్ళ దూరాన వున్న ఆత్మకూరులో నేడు తిరుపతి రంగమహాలుకు ప్రారంభోత్సవంచేస్తూ, రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రస్తుత వాతావరణందృష్ట్యా అధికార కాంగ్రెసు కనీసం రెండువందలకన్నా ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచుకుంటారని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఈ వాతావరణం ఏర్పడడానికి ప్రజలలో శ్రీమతి ఇందిరా గాంధి ఉజ్జ్వల నాయకత్వం పట్ల వున్న అకుంఠితభక్తి విశ్వాసాలే ప్రబల కారణమన్నారు.

వభలో శాసనసభ్యులకు సభ్యులు, నంది కొట్కూరు నుంచి శాసనసభకు ఎకగ్రీవంగా ఎన్నికైన వ్యక్తి శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ, కర్నూలు జిల్లా నుంచి నలుగురు శాసనసభకు ఎకగ్రీవంగా ఎన్నిక కావడానికి జిల్లా కాంగ్రెసు ప్రముఖులు ఎంతో తోడ్పడినట్లు పేర్కొని, వారికి అభినందనలు తెలిపారు. తాలూకాలోని వరదరాజస్వామి ప్రాజెక్టు నిర్మాణంవల్ల 15 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందన్నారు.

సభలో శ్రీయుతులు అయ్యపురెడ్డి, డి. ముద్దుస్వామి, కె. మాదన్న, జి. రాజలక్ష్మీరెడ్డి కూడా ప్రసంగించారు.

తొలుత నిలిమా థియేటర్ యాజమాన్యం తరుపున శ్రీ పి రంగారెడ్డి అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు.

బంగ్లాలో విదేశ వాణిజ్యం జాతీయం

ఢాకా, ఫిబ్రవరి 13 — బంగ్లాదేశ్‌లో విదేశ వాణిజ్యాన్ని దాదాపుగా జాతీయం చేయగలమని బంగ్లాదేశ్ విదేశ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. సిద్దికి నిన్న వ్రకటించారు.

వ్రస్తుత సిద్ధాంతాల ప్రకారం దేశంలో జనవనరు పరిశ్రమ జాతీయం చేయగలమని అన్నారు.

సాహిత్య అకాడమీ బహుమతుల ప్రదానోత్సవం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 — ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వార్షికోత్సవం సందర్భంగా శ్రీయుతులు మొక్కపాటి నరసింహశాస్త్రి, గంటిసోగి సోమయాజి, మరువూరు కోదండరామిరెడ్డి ఏకక్షి సభ్యులుగా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గత సాయంత్రం సన్మానించారు.

అకాడమి తరుపున ప్ర

కాంగ్రెసు అభ్యర్థులుగా 32 మంది మహిళల పోటీ

ఆర్గురు ముఖాముఖి, పదిమంది ముగ్గురితో, ఆర్గురు నల్గురితో, ఏడ్గురు అయిదుగురితో పోటీ

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 12—

కాంగ్రెసు పార్టీ నిలబెట్టిన 32 మంది మహిళా అభ్యర్థులలో ఆర్గురికి ముఖాముఖి పోటీ వుంది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని శ్రీమతి శుశ్వరీబాయి నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డిలో కాంగ్రెసు అభ్యర్థితో పోటీచేస్తున్నారు.

ముఖాముఖి పోటీలో 59 మంది కొత్త కాంగ్రెసు అభ్యర్థులు

59 నియోజకవర్గాలలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థులు ముఖాముఖి పోటీని ఎదుర్కొంటున్నారు

40 నియోజకవర్గాలలో కొత్త కాంగ్రెసు అభ్యర్థులను తిరుగుబాటు కాంగ్రెసు వారులను ఎదుర్కొనవలసి వచ్చింది

ఇతర పార్టీలతో కాంగ్రెసు అభ్యర్థులు ముఖాముఖిపోటీలు ఇలావున్నాయి కమ్యూనిస్టులతో మూడు, జూర్క్సిస్టులతో నాలు. స్వతంత్ర పార్టీతో ఒకటి. జనసంఘంతో రెండు. ప్రజాసమితితో 1. మిగిలినవారు ఇండిపెండెంట్లు.

కాంగ్రెసు అభ్యర్థులకు కాంగ్రెసు తిరుగుబాటుదార్లు తీవ్రంగా నియోజకవర్గాలలో ముఖాముఖి పోటీని ఎదుర్కొంటున్నారు.

కృష్ణాజిల్లా మచిలీపట్నం: ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ దూసర్లపూడి విరంజనరావు ఇండిపెండెంట్‌గా అధికార కాంగ్రెసు అభ్యర్థితో పోటీ చేస్తున్నారు. పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరు నియోజకవర్గం: ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ కొల్లా అప్పలనాయుడు అధికార కాంగ్రెసు అభ్యర్థితో పోటీ చేస్తున్నారు. అనంతపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో మరొక శాసనసభ్యుడు శ్రీ జి. నారాయణరెడ్డి అనంతపురంజిల్లా పెనుగొండలో అధికార కాంగ్రెసు అభ్యర్థితో పోటీ చేస్తున్నారు

అనిపాదాద్ గిరిజన నియోజకవర్గంలో మంత్రి శ్రీమానాపు కమ్యూనిస్టు అభ్యర్థితో ముఖాముఖి పోటీలో వున్నారు.

పోటీచేస్తున్న కొందరుమంది ఇండిపెండెంట్లు తిరుగుబాటుదార్లు కానప్పటికీ. వారిని కాంగ్రెసుపార్టీ కొంతమంది పూర్తిగా బహిష్కరించలేని అనుకుంటున్నారు

కాంగ్రెసు పార్టీ టికెట్టిన ఇద్దరు మహిళా అభ్యర్థినులు గూడూరు. కళ్యాణదుర్గం నియోజకవర్గాలలో తిరుగుబాటుదార్లు మంచి తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నారు.

ఇబ్రాహీంపట్నం, నరసంపేట మధిర, మిర్యాలగూడ నియోజకవర్గాలలో మార్క్సిస్టులతోను, సాలూరు, పోలవరం నియోజకవర్గాలలో జనసంఘీలతోను కాంగ్రెసు అభ్యర్థులు ముఖాముఖి పోటీలో వున్నారు

కమ్యూనిస్టుపార్టి ఇప్పుడు మహిళలను పోటీకి నిలబెడుతున్నది. శ్రీమతి అదిత కమలాదేవి, శ్రీమతి సరళాదేవి పోటీ చేస్తున్నారు.

తిరుగుబాటు కాంగ్రెసు వాదులలో శ్రీమతి డి. ఇందిర శ్రీమతి బి. రుక్మిణమ్మ పోటీ చేస్తున్నారు. వారిపుడు తెలంగాణ, మరియు నియోజకవర్గాలలో ముగుడు ముగ్గురు అభ్యర్థులతో పోటీ చేస్తున్నారు.

కాంగ్రెసుపార్టీ అభ్యర్థులలో పది మందికి ముక్కోణపు పోటీ వుంది. అట్టుడు అభ్యర్థులను నల్గురేసి అభ్యర్థులతో పోటీ చేయవలసివుంది.

ఏడ్గురు అభ్యర్థినులు అయిదుగురితోను, ఇద్దరు ఆర్గురితోను, ఇద్దరు ఏడుగురితోను. శ్రీమతి కాకతాదేవి గగన్‌మహల్ నియోజకవర్గంలో ఎనిమిది మందితోను పోటీచేస్తున్నారు

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీమతి కమలాదేవి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో శ్రీ టి. హయగ్రీవాచారితో పోటీ చేస్తున్నారు.

శ్రీమతి సరళాదేవి ఒంగోలు జిల్లా పొదిలి నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు.

ముఖాముఖి పోటీలో వున్న కాంగ్రెసు పార్టీ అభ్యర్థినులు.

తుని: శ్రీమతి ఎస్. విజయలక్ష్మి. పామర్రులో జి. కమలాదేవి, గూడూరులో టి. కె. కారదాంబ. కళ్యాణదుర్గంలో తిరుగుబాటు కాంగ్రెసు అభ్యర్థితో ఎం. లక్ష్మీదేవి. చెన్నూరు: ఎస్. విమలాదేవి మధిరలో డి. వెంకటరామమ్మ.

ముక్కోణపు పోటీలోవున్న అభ్యర్థినులు. రాజమండ్రి పేటలో వి. పద్మావతమ్మ మాదిగుంటలో వి. కళావతి కొత్తపేటలో డి. భాను తిలకం. కాడేరులోగూడెంలో కె. కనకలక్ష్మి పెనుకూరివాడలో పలిమిన్ని పాటేశం, పిన్నకొండలో తిరపతమ్మప్రద. కొందపిలో కె. స్వరాజ్యలక్ష్మి గోరంట్లలో పద్మధాన్కర్ రెడ్డి.

వికారాబాద్‌లో టి. ఎస్ పద్మాలక్ష్మి. అమ్మదెబాలో సుమిత్రాదేవి.

ఇద్దరితో పోటీచేస్తున్న అభ్యర్థినులు. ఇబ్రాహీంపట్నం: టి. రత్నాబాయి. కైకలూరులో కె. మంగళాయారమ్మ తంబల్లపల్లి టి. ఎస్. అనసూయమ్మ. సికింద్రాబాద్‌లో వి. మంకమ్మ.

అయిదుగురితో పోటీచేస్తున్న అభ్యర్థినులు: పునుకూరులో పి. రుక్మిణమ్మ. గుంటూరు వెస్ట్: విజయామానుజం, ఒంగోలులో ఎస్ జీవరత్నం నాయుడు. మలకపేటలో వి నరోజిని పులారెడ్డి. విశాఖపట్నంలో ప్రభావతి రంగారావు వికిరకలలో కమలమ్మ

ఆరుదరితో పోటీ చేస్తున్న అభ్యర్థినులు. గన్నవరంలో ఎలిజిబెత్ నరోజిని తనం దదాయ్ నిజామాబాద్‌లో ప్రేమలతాదేవి, ఎల్లారెడ్డిలో పోటీ చేస్తున్న అభ్యర్థినులు.

సీతారామబాగ్‌లో అధికారి విజ్ఞాగాడు రామాయంపేటలో రెడ్డి రత్నమ్మ.

ఎన్నికలకు స్వతంత్ర పార్టీ అభ్యర్థులు

రాష్ట్ర శాఖ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 13— మార్చి నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఈ క్రింది వారు పార్టీ అధికార అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని పార్టీ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ ప్రకటిస్తున్నారు:

ఇబ్రాహీంపట్నం, శ్రీ బెండాళం వెంకటేశ్వరశర్మ. పోలవరం: శ్రీ గొడ్డు అప్పన్న. పెద్దాపురం: శ్రీ సుగ్గల లీలేశ్వరరావు, నరసన్నపేట శ్రీ దర్శన లక్ష్మీపతిరాజు. పొందూరు: శ్రీ గుడుగు పెరిస్వామి నాయుడు, పాలకొల్లు: శ్రీ పీమ రాజయ్య. నర్సీపట్నం: శ్రీ జనవ సత్యనారాయణ.

అమలాపురం: శ్రీ పేడాడి శ్రీరామచంద్రమూర్తి. పేమూరు: శ్రీ ఎస్సిపాటి వెంకటరావు. ప్రత్తిపాడు: శ్రీ పద్మా వన నాగయ్య. నరసాపురపేట: శ్రీ కొత్తపాటి వెంకటేశ్వర్లు. చిలకలూరిపేట: శ్రీ కందిపల్లి బుచ్చయ్య. పంతనూతలపాడు: శ్రీ సుంకర క్రూరవేణుడు. గిద్దలూరు: శ్రీ జాతి నారాయణ.

ఉదయగిరి: శ్రీ మాదల తిమయ్య. బంగారుపాళెం: శ్రీ సి. వి. సిద్ధయ్య మూర్తి. పుంగనూరు: శ్రీ ఎస్. రెడ్డెప్ప రెడ్డి. రాజంపేట: శ్రీ బి. రత్నసభాపతి. కొడూరు: శ్రీ ఎస్. వెంకట సుబ్బయ్య. ఆలూరు: శ్రీ ఎమ్. తిప్పన్న.

ఈ క్రింది ఇండిపెండెంటు అభ్యర్థులను తమ పార్టీ బలపరుస్తున్నదని శ్రీ సత్యనారాయణ చెప్పగలిగారు.

శ్రీకాకుళం: శ్రీ తల్లా లక్ష్మీనారాయణ, పాలకొండ శ్రీ పి. జమ్మయ్య. కొత్తూరు: శ్రీ విశ్వాసరాయ నరసింహారావు. దోర్. గొంపు: శ్రీ సుంకర అప్పలనాయుడు, బోడవరం: శ్రీ బొడ్డు సూర్యనారాయణ, ఉయ్యూరు: శ్రీ పద్మ శోభనాద్రీశ్వరరావు. గన్నవరం: శ్రీ దోయపాటి పాపారావు. బందరు, శ్రీ పేర్ని కృష్ణమూర్తి. మార్కాపురం: శ్రీ జలకంటి బాగిరెడ్డి. కొడికొండ శ్రీ ఆర్. శివాపయ్య.

అగ్నిప్రమాదంలో ముగ్గురు పిల్లల దుర్మరణం

బెంగుళూరు ఫిబ్రవరి 13— కోలార్ జిల్లాలోని కడుదాకలహళ్ళి గ్రామంలో క్రింటలి గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో ముగురు పిల్లలు సజీవంగా దగ్ధమైనట్లు ఎదు ఇక్కడికి అత్యవసరంగా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

బంగ్లాదేశ్‌లో 150 పారిశ్రామిక సంస్థల విధ్వంసం

పాకిస్తాన్ సైనికులచే

ఢాకా. ఫిబ్రవరి 13 — బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైన్యం మొత్తం 150 పారిశ్రామిక సంస్థలను ధ్వంసం చేసినట్లు బంగ్లాదేశ్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పాకిస్తాన్ సైన్యం బ్యాంకులను లూటీ చేయడం, బ్యాంకులోట్లను తగలబెట్టడం బంగారం నిల్వలను ఎత్తుకు పోవడం వంటి దుర్మార్గాలకు పాల్పడిన దురంగా ఋణదాతల్యాలకు సంబంధించిన సమస్యను బంగ్లాదేశ్ పారిశ్రామికులు ఎదుర్కొంటున్నట్టు ఆయన వివరించారు.

పారిశ్రామిక సంస్థలు తిరిగి పనిచేసేట్టు చూడాలంటే కనీసం నూట కోట్ల రూపాయల అవసరమని ఆయన చెప్పారు

పాకిస్తాన్ సైన్యం బ్యాంకులను లూటీ చేయడం, బ్యాంకులోట్లను తగలబెట్టడం బంగారం నిల్వలను ఎత్తుకు పోవడం వంటి దుర్మార్గాలకు పాల్పడిన దురంగా ఋణదాతల్యాలకు సంబంధించిన సమస్యను బంగ్లాదేశ్ పారిశ్రామికులు ఎదుర్కొంటున్నట్టు ఆయన వివరించారు.

ఇథియోపియా రాజధాని అడిస్‌అబాబాలో జరిగిన భద్రతా సంఘ సమావేశానికి హాజరైన భారతీయ ప్రతినిధివర్గం. దాని నాయకుడు శ్రీ సమర్ సేన్‌ను మొదటి వరుసలో కుడివైపున చూడవచ్చు

ఇండియా, బంగ్లాదేశ్‌ల వాణిజ్యం ఒప్పందం

(1 వ పేజీ తరువాయి)

వస్తు మార్పిడికి సంబంధించి రష్యా నేతృత్వానికియాలతో ప్రభుత్వం ఈ వరకే వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకొన్నదని మంత్రి చెప్పారు. దానిని- వ 13 10 కోట్ల అని, మరి అదు కోట్ల రూపాయల మేరకు పోలెండ్‌లో ఒప్పందం కుదుర్చుకొనగల మని ఆయన అన్నారు. ఇండియా 25 కోట్ల రూపాయల చేరకు వస్తువులను గ్రాంటుగా ఇవ్వగలమని చెప్పనట్లు ఆయన అన్నారు

ఇదిగాక హంగరీ, బల్గేరియా, యుగోస్లావియా, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్, స్విస్ దేశాలు బంగ్లాదేశ్‌తో వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకొనవలసి తమ సంసిద్ధత తెలియచేసినట్లు శ్రీ సిద్ధికి చెప్పారు.

కంప్యూటర్స్ అవసరం

రాష్ట్రపతి శ్రీ గిరి సూచన

ఉస్మానియా, ఫిబ్రవరి 13— అధునిక విద్యారంగాన్ని విస్తరించుకొనడానికి బలిష్ఠ వ్యవస్థలో తలుకొని నిలవడానికి కంప్యూటర్స్‌ను సంతరించుకోవడం అవసరమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అన్నారు.

ఇక్కడి గ్వాలియర్ కార్మిక సంబంధాల సంస్థ వజ్రోత్సవ గ్రంథాలయ కంప్యూటర్ పరిశోధన కేంద్రం భవనాలకు శంకుస్థాపనచేసి కంప్యూటర్స్ అవసరాన్ని గుర్తించి తదుపరి పరిశీలించాలని ఈ సంస్థను సూచించింది.

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాన్ని అతితీవ్ర ప్రాధాన్యతతో అధిక వనరులను వినియోగించే పద్ధతులలో దాని ముందు పుంజాలని సూచించాయి.

పనులపెరిగి లాభం కలిగించే ప్రైవేటు వనరుల వినియోగం వ్యయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సమాజంలో లాభపొందే వర్గాలు సమంగా భరించాలని మంత్రుల సంఘం సూచించింది.

తరచు వరదలకు గురి అయే ప్రాంతాలను గుర్తించి అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు దూరపొందించాలని పేర్కొన్నారు.

1953 నుంచి 1971 వరకు దేశానికి వరదలవల్ల జరిగిన నష్టం 24 వందల కోట్ల అని, ఏటా దానివల్ల సగటున 123 కోట్ల నష్టం జరుగుతున్నదని అంచనావేశారు.

వరదలవల్ల జరిగే నష్టం గురించిన వివరాలు తమవద్ద కార్యక్రమాలకు వీడియో గిస్తాయి కనుక అన్ని రాష్ట్రాలు ఇటి అంతవాలని తయారుచేయించాలని సూచించారు.

ప్రతి సంవత్సరం వరద దాడి చేసే సమయం దాటిన తరువాత ఆ సంవత్సరం వరదలవల్ల సంభవించిన నష్టం గురించి అ యా రాష్ట్ర ప్రభుత్వాలు వివరాలు ఇవ్వాలని పేర్కొన్నారు.

వరద గురించి ముందుగా సూచనలు చేసే పద్ధతులను అధునికం చేయడం అవసరమని మంత్రుల సంఘం సూచించింది.

వరద నిరోధక పథకాలకు సహాయం

కేంద్రం ఇచ్చే గ్రాంటును 50 శాతానికి పెంచాలని మంత్రుల సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

వరదలు, వరద నివారణ చర్యలకు సంబంధించి పరిశీలన జరిపిన మంత్రుల సంఘం వరద నిరోధక పథకాలకోసం రాష్ట్రాలకు ఇచ్చే కేంద్ర సహాయంలో గ్రాంటుగా ఇచ్చే భాగాన్ని 50శాతానికి పెంచాలని సిఫార్సు చేసింది.

తమ నివేదికను త్వరలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్న ఈ సంఘం. ఎటా వరదలవల్ల పంటలకు జరిగే నష్టం. ప్రాణనష్టం తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు వరద నిరోధక కార్యక్రమాలను మరింత శీఘ్రగతిన అమలుజరిపే నిమిత్తం అదనపు వనరులను కల్పించాలని సూచించింది.

కేంద్ర ప్రభుత్వం సహాయం, ఇంతవరకు ఏటా ఒక ప్రత్యేక పథకానికి అని కాకుండా మొత్తానికి కలిపి ఇచ్చేదాన్నగాను, గ్రాంట్యుగాను అందజేస్తున్నది. 50 శాతం గ్రాంటుగాను, మిగిలినది ఋణంగాను ఇస్తున్నది.

కేంద్ర నీటిపారుదల విద్యుత్తు శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు దాయక్ శాసనసభల ఈ సంఘంలో తరచు వరదలకు గురిఅయే రాష్ట్రాలు వరద నిరోధక కార్యక్రమాల సమస్యలుగా వున్నారు.

వరద నివారణ పథకాలకు అధిక సహాయం చేయడానికి ప్రభుత్వం వున్న పద్ధతిని పునఃపరిశీలించాలని ఈ సంఘం సూచించింది.

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాన్ని అతితీవ్ర ప్రాధాన్యతతో అధిక వనరులను వినియోగించే పద్ధతులలో దాని ముందు పుంజాలని సూచించాయి.

పనులపెరిగి లాభం కలిగించే ప్రైవేటు వనరుల వినియోగం వ్యయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సమాజంలో లాభపొందే వర్గాలు సమంగా భరించాలని మంత్రుల సంఘం సూచించింది.

తరచు వరదలకు గురి అయే ప్రాంతాలను గుర్తించి అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు దూరపొందించాలని పేర్కొన్నారు.

1953 నుంచి 1971 వరకు దేశానికి వరదలవల్ల జరిగిన నష్టం 24 వందల కోట్ల అని, ఏటా దానివల్ల సగటున 123 కోట్ల నష్టం జరుగుతున్నదని అంచనావేశారు.

వరదలవల్ల జరిగే నష్టం గురించిన వివరాలు తమవద్ద కార్యక్రమాలకు వీడియో గిస్తాయి కనుక అన్ని రాష్ట్రాలు ఇటి అంతవాలని తయారుచేయించాలని సూచించారు.

ప్రతి సంవత్సరం వరద దాడి చేసే సమయం దాటిన తరువాత ఆ సంవత్సరం వరదలవల్ల సంభవించిన నష్టం గురించి అ యా రాష్ట్ర ప్రభుత్వాలు వివరాలు ఇవ్వాలని పేర్కొన్నారు.

వరద గురించి ముందుగా సూచనలు చేసే పద్ధతులను అధునికం చేయడం అవసరమని మంత్రుల సంఘం సూచించింది.

లెజిస్లేటర్ల బహిష్కరణ

(1 వ పేజీ తరువాయి)

హుజూర్‌నగర్: 1. కాళ్ళకల్లు అమ్మయ్య, 2. పూళ్ళకొత్తెల్లి, 3. వెంకటరామం వీరయ్య, 4. వెంకట పోమయ్య, మరకాలు: ఎమ్. కమలం నూరి ఇందిరా రెడ్డి 2. తటంగూరి రాఘవ రెడ్డి మలుగు: బి. మధుబాబురావు.

కృష్ణాజిల్లా

జగ్గయ్యపేట: వి. ఆర్. సి. కె ఎమ్. ప్రసాద్, కైకలూరు: బి. అశ్వారావు. నందిగామ: పేర్ని కృష్ణమూర్తి.

కర్నూలు జిల్లా

ఆళ్ళగడ్డ: పోములు వెంకటసుబ్బారెడ్డి.

ఖమ్మం జిల్లా

బూదంపాడు: పోగెల సీతయ్య, పర్వతవల్లి జానయ్య. పాల్వంచ: బాబు గుండ్ల రంగారావు. చేర్యాల: పి. వి. రాజారావు వీరవెంకయ్య. పాలకుర్తి: గుండేటి నరసయ్య, భద్రయ్య. మాడికొండ: లక్ష్మీ నరసింహారావు. ఎస్. నరసింహమూర్తి, ఎల్లెంద: పోలిచెర్ల జిజ్ఞాకి సకంగి జాలారావు ఆత్మీర్ భ కాలు.

నిజామాబాద్ జిల్లా

నిజామాబాద్: దర్పల్ వి. చక్రపాణిరావు, బోధన్: కొమ్మకాదిరాజుభాస్కర్, నస్కుర్: గాంధీ అర్మూర్: సుబ్బనరావు.

నల్గొండ జిల్లా

నల్గొండ: ఎస్. పురుషోత్తమరెడ్డి, హుజూర్‌నగర్: కె. జితేంద్రరెడ్డి, తుంగతుర్తి: జి. వెంకటనరసయ్య, రామన్నపేట: కె. ముత్తయ్య. భువనగిరి: కె. భూపాల్‌రెడ్డి, ఆలేరు: కె. యాదూబాల్‌రెడ్డి, చిలుకూరు: ఎ. మాధవరెడ్డి, మునుగోడు: ఎస్. శ్రీశైలం.

హైదరాబాద్ సిటి

అసిఫనగర్: సయ్యద్ అబ్దుల్ హాసన్, జి. సత్యనారాయణ యూత్‌పురా: ముసలి ఇమామ్ కె. నరసింహయ్య. ధర్మపురి: వి. శివరాం, నికింద్రాబాద్: సుబ్బారావు, నికింద్రాబాద్ కంటోన్మెంట్: ఎస్. జగన్నాథం.

పెండ్లివారి కారుకు ప్రమాదం: నల్గురి దుర్మరణం

తిరువేంద్రం, ఫిబ్రవరి 13— ఇక్కడికి సుమారు 60 కిలోమీటర్ల దూరంలో వున్న కొట్టారకారా వద్ద పెండ్లివారిని తీసికొని వెళుతున్న ఒక కారు రోడ్డు క్రాస్సింగ్ వద్ద కాల్వలోకి తీసికొని గా వెళ్లడం దుర్మరణం చెందారు. అందులో ముగురు అక్కడికక్కడే మరణించగా, మరొకరు ఆసుపత్రిలో మరణించారు. మరి నుగురు గాయపడ్డారు

ముగ్గురిలో ప్రయాణిస్తూ కూడా వున్నారు.

రాష్ట్రాల ఓవర్‌డ్రాఫ్ట్‌ల సమస్య పరిశీలన

సాంకేతిక సంఘం నియామకం

న్యూఢిల్లి, ఫిబ్రవరి 13— రాష్ట్రాల ఓవర్‌డ్రాఫ్ట్‌ల సమస్యను సాంకేతిక సంఘం పరిశీలిస్తుంది.

ఈ కమిటీలో రిజర్వుబ్యాంకు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ. ప్లానింగ్ కమిషన్ ప్రతినిధులు వుంటారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం యు. ఎ. బ విలేకరితో మాటాడుతూ రిజర్వు బ్యాంకునుంచి రాష్ట్రాలు ఓవర్ డ్రాఫ్టుల తీసుకొనడాన్ని ఎలా నివారించాలన్న సమస్యను పరిశీలించగలమని చెప్పారు.

రాష్ట్రాలు ఓవర్ డ్రాఫ్టుల తీసుకోవడానికి గల కారణాలను సమగ్రంగా అర్థంచేసి, దాన్ని నివారించడానికి తగు సూచనలు చేయగలమని తెలియజేస్తున్నది. దాని నివేదిక రెండు నెలలో ప్రభుత్వానికి అందగలదని అనుకుంటున్నారు.

మైసూరు రైతుకు మూడు లక్షల లాటరి బహుమతి

బెంగుళూరు, ఫిబ్రవరి 13— కోలార్ జిల్లాలో ఒక పేదరైతు గ్రామానికిచెందిన ఒక రైతుకు మైసూరు స్టేట్ లాటరీలో బహుమతి మూడు లక్షలు లభించాయి. అదనిక నిర్దిష్టంగా వ్యవసాయంచేసే ఈ రైతు వయస్సు 21 సంవత్సరాలు. తన బహుమతి డబ్బుతో సుమారు 10 వేల రూపాయలను శ్రీ గౌడా నెలకు పేరుగల్లో పెట్టుబడి పెట్టాడు.

రెండేళ్ళలో 40 లక్షల నిరుద్యోగులకు ఉపాధి

రెండువేల కోట్ల రూపాయల పెట్టుబడితో అవసరమని ప్రభుత్వానికి నిపుణుల సిఫారసు

న్యూఢిల్లి, ఫిబ్రవరి 13—

నిరుద్యోగ సమస్యపై నిపుణుల కమిటీ ప్రభుత్వానికి తన తాత్కాలిక నివేదికను సమర్పిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పనులు కల్పించడానికి అనుసరించదగిన కార్యక్రమాలను వివరించింది. రానున్న రెండు సంవత్సరాలలో 40 లక్షల మందికి ఉపాధి కల్పించే నిమిత్తం రెండువేల కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమని సిఫారసు చేసింది.

గ్రామీణ గృహనిర్మాణ పథకం మినహాయించి కమిటీ సిఫారసుచేసిన అన్ని ఈ పథకాలు దత్తు ప్రణాళికలో చేర్చాలి. పథకాలను అమలుపర్చడానికి 1200 కోట్ల రూపాయలు వ్యయమవుతుంది.

కమిటీ సిఫారసు చేసిన మేరకు వచ్చే రెండు సంవత్సరాలలో అమలుపరచదగిన పథకాలకు 740 కోట్ల రూపాయలు అవసరం.

నిపుణుల కమిటి చైర్మన్ శ్రీ బి. భగవతి నివేదికనిచ్చడం చేస్తూ కమిటీ సిఫారసు చేసిన ముఖ్యమైన పథకాలలో గ్రామీణ విద్యుదీకరణ, గ్రామీణ గృహనిర్మాణం రోడ్లు అభివృద్ధి కాలువలలో నీటివారవాణాలకు పెంచడం వంటివి వున్నాయని. ఈ పథకాలవల్ల వచ్చే రెండు సంవత్సరాలలో 40 లక్షల మందికి ఉపాధి లభించగలదని, ఇంకా లక్షలాది మందికి పనులు లభించగలవని అన్నారు.

ఆదాయంపై ఉపాధి కల్పనసుంకం కంపెనీలపై సర్చార్జులు. వ్యాపార ప్రకటనలపై సుంకం, వ్యవసాయ, వ్యవసాయేతర ఆదాయాలపై సమగ్రమైన ఎస్టేట్ విధించడంద్వారా ఉపాధి కల్పన పథకాలకు నిధులు లభించగలవని కమిటి సిఫారసు చేసిందని చైర్మన్ తెలియజేశారు.

శ్రీ భగవతి కార్మికమంత్రి శ్రీ బాడిల్కర్‌కు నివేదిక సమర్పిస్తే ఒక లేఖ వ్రాశారు.

కొన్ని ముఖ్యమైన సమస్యలపై కమిటి విభిన్నమైన నిర్ణయాలు రాలేకపోయిందని తెలియజేశారు.

కమిటీ నివేదిక సిఫారసులలో శ్రీ జ్యోతి బసు (కమిటి సభ్యుడు) ఏకీభవించలేదు. దీనిపై పాదిని అన్నది. ప్రాథమిక సూత్రంగా అంగీకరించేదాకు నిరుద్యోగికి జీవనభృతిని నిర్ణయించాలని శ్రీ బసు సూచించారు.

ఉర్దు భాషకు సముచితస్థానం కల్పించడానికి కృషి

హైదరాబాద్ సభలో ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ నరోత్తమరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 13—

ఉర్దు భాషకు గతంలోవలె సముచిత స్థానం కల్పించడానికి ఇతరులతో తాను పూర్తిగా సహకరించగలనని ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ అంజుమన్ తరఫి ఉర్దు ఉస్మానియా హాలులో ప్రారంభమైన ఉర్దు అధ్యయన పరిషత్ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ విధంగా పేర్కొన్నారు.

ఉర్దు భాషకు సంబంధించి ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాలు ఆచరణలో అమలుకాకపోవడం ఎట్లా అయన అంటోన్న వారికి ఆయన సమాధానమిస్తూ ఈ విషయాలను అధిగమించడానికి తగు కృషి చేయగలనని తాను ఆశిస్తున్నట్టు శ్రీ నరోత్తమరెడ్డి చెప్పారు.

హిందీని తప్పనిసరిగా చేయడానికి గత 25 సంవత్సరాలుగా కొన్ని కోట్లు ఖర్చు చేసినప్పటికి అదిఇప్పటికి పరిపూర్ణతకు నోచకపోవడం ఎట్లా అయన అంటోన్న వారికి ఆయన సమాధానమిస్తూ ఉర్దూ భాషకు మాత్రమేగాక హిందీకి కూడా హానికరమని అందువల్లనే సంస్కృత భాషా మిశ్రితమైన హిందీ విశేష ప్రచారాన్ని పొందలేకపోయినదని శ్రీ నరోత్తమరెడ్డి అన్నారు.

అధునిక హిందీ సాహిత్యం ఉర్దూ మాటలను ఇముడ్చుకొనడం అనేది సంతోషకరంగా పుర్నమని శ్రీ నరోత్తమరెడ్డి అన్నారు.

సదా ప్రాంతంలో అంజుమన్ కార్యదర్శి శ్రీ హబీబుల్ రహమాన్ ప్రసంగించారు. శాసన మండలి సభ్యుడు శ్రీ కె. ఎస్. మహేంద్ర, లాయర్ సయ్యద్ అబ్దుల్ మన్నాన్ కూడా మాట్లాడారు.

మూతపడిన బ్యాంకిల్లోనుండి స్వాధీనంచేసిన కొనిముందు విదేశవాణిజ్యశాఖ కేంద్ర మంత్రి శ్రీ ఎ. సి. జార్జి సూచించినట్టు వాటి విషయమై దర్యాప్తు జరపవలసిన అవసరం లేదని తాను అభిప్రాయ పడుచున్నట్టు తమిళనాడు సిద్ధిశాసనసభా మంత్రి శ్రీ ఎన్ మాధవ తెలియచేశారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, రాష్ట్రంలో ఉర్దూకు సముచిత స్థానం కల్పించడానికి తగు కృషి చేయగలరని తాను ఆశిస్తున్నట్టు శ్రీ నరోత్తమరెడ్డి చెప్పారు.

ఇంటర్ విద్యార్థులకు ఉర్దు పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేకపోవడం ఎట్లా అన్నారు. ఇంటర్ విద్యార్థులకు ఉర్దు పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేకపోవడం ఎట్లా అన్నారు. ఇంటర్ విద్యార్థులకు ఉర్దు పాఠ్యపుస్తకాలు అందుబాటులో లేకపోవడం ఎట్లా అన్నారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలో సభ్యత్వం

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలో సభ్యత్వానికి బంగ్లాదేశ్ తన సమయంలో దరఖాస్తు పెట్టగలదని ఆర్థికమంత్రి తాజుద్దీన్ అహమ్మద్ చెప్పారు. సభ్యత్వంతో తాజ్ప్రకటించిన బంగ్లాదేశ్ అన్ని అంతర్జాతీయ సంస్థలలోను సభ్యత్వం తీసుకోవడం సమంజసమని అయన అన్నారు.

శ్రీ ఎస్. ఎ. డాంగే హెచ్చరిక

బంగ్లాదేశ్‌లో "పెట్టుబడిదారీ ప్రజాస్వామ్య వ్యవస్థ"ను నిలకొల్పడానికి జరుగుతోంది "పెట్టుబడిదారీ సామ్యవాదులు" ముందుకు రాలేవని, వారి యిష్టాలనుబట్టి గ్రంథం చేయడాలంటే దేశంలో శ్రామిక వర్గాలు సమర్థవంతమైన అడుగులు అరికట్టడానికి యూనిటెడ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే హెచ్చరించారు

విటన్‌లో రాయదారిగా సయ్యద్ సుల్తాన్ నియామకం

బ్రిటన్‌లో బంగ్లాదేశ్ రాయదారిగా సైయిద్ సింగ్ సుల్తాన్ చేసిన ప్రకటన న్యాయవాది సయ్యద్ సుల్తాన్‌ను తొలగించి ఆయన నిన్న ఢాకాలో అధికారికంగా తెలియజేయబడింది.

శ్రీ సయ్యద్ సుల్తాన్ అంబాసిడర్ పదవి కలదు.

ఉద్యోగులకు మునిసిపల్ హెచ్చరిక

జాలెము పునర్నిర్మాణానికి ప్రభుత్వోద్యోగులు అవసరంగా వుంటే తాము సహకరించేందుకు ప్రభుత్వానికి సిద్ధమని మునిసిపల్ ఉద్యోగులు ప్రకటించారు.

బంగ్లాదేశ్ సెక్రటేరియట్‌లో కొత్త కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి ఈ హెచ్చరిక చేశారు.

కార్యాలయాలు తెరవని తరువాత కూడా కొందరుమంది ఉద్యోగులు పోకడ కొనసాగిస్తున్నట్టు ప్రధాన ముఖ్య అధికారులు ఆలస్యంగా వస్తే తమ ప్రభుత్వం సహించబోదని, ఆలస్యంగా వచ్చినవారిపై తక్షణ క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోదని హెచ్చరించారు.

విదేశీ వాణిజ్యం జాతీయకరణ

బంగ్లాదేశ్‌లో విదేశీ వాణిజ్యాన్ని జాతీయం చేయాలనుకుంటున్నట్టు వాణిజ్య మంత్రి శ్రీ ఎం. ఆర్. సిద్దికి చెప్పారు దీనికి సంబంధించి తెలియజేసింది.

ఈ విషయమై తుది నిర్ణయం జరిగేవరకు విదేశీ వాణిజ్యంలో పాల్గొనడం ప్రభుత్వం ఆధీనంలో వుంటగలదని అన్నారు.

ప్రస్తుతం ఇండియా

నోటిఫికేషన్

దిగువ తెలియపర్చిఁబడిన వరతులపై "అమ్మోనియం సల్ఫేటు 28: 28" ఫర్టిలైజరు సప్లయిచేయుటకుగాను కొటేషన్లు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్, సౌత్ ఈస్ట్ కన్సర్వేషన్ డివిజన్, విశాఖపట్టణం-3 వారికి 24-2-72 తేదీనాటికి లేదా అంతకుముందు చేరునట్లు కోరఁబడుచున్నవి.

1) సుమారు కావలసిన మొత్తము ఎనిమిది టన్నులు

2) పూర్తి ఆర్డరు 15-3-72 తేదీ లోపు సప్లయిచేయవలయును.

3) ఫారెస్టు రేంజి ఆఫీసరు-II, సౌత్ ఈస్ట్ కన్సర్వేషన్, పాడేరు ఎఫ్. టి. ఆర్. పాడేరు, విశాఖపట్టణం జిల్లావారికి చెరి వరీ చేయవలయును.

4) పూర్తి మొత్తము చేరిన తర్వాత సేల్స్ ట్యాక్స్ ఆఫ్ ఇండియా, మహారాష్ట్ర పేటపై చెక్కుద్వారా చెల్లించఁబడును.

5) ఆర్డరు ప్రకారము క్వాలిటీ మరియు బరువు లేకున్నచో ఫర్టిలైజరు సంచులు సప్లయిదారులకు వారి ఖర్చుపైనే త్రిప్పి పంపఁబడును.

సం. ఇం. వేణుగోపాలరావు,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్,
సౌత్ ఈస్ట్ కన్సర్వేషన్ డివిజన్,
విశాఖపట్టణం-3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల శాఖ, రహదార్లు, భవనములు శాఖ

PROCEEDINGS NO.8859 D4-71

ఈ క్రింద నుదహరించిన చిట్ టెండరు నోటీసునకు

సవరణ

చిట్ టెండరు నోటీసు నెం. 23-D4-71 తేదీ. 29.10.71 మరియు ప్రొసీడింగ్సు నెం. 8859-D4-71 తేదీ. 18-12-71

ఈ క్రింద నుదహరించిన పనికి టెండర్లు తీసుకొను రోజు 22-3-72 వరకు పొడిగింపఁబడినది. టెండరు షెడ్యూళ్ళకు దరఖాస్తులు 13-3-72 వరకు తీసుకొనఁబడును.

టెండరు షెడ్యూళ్ళు 13-3-72 నుండి 18-3-12 వరకు ఇవ్వఁబడును.

పని పేరు: విజయనగరము పాడేరు రోడ్డులో 8. మీ. 23.6 (మైలు 14/6) వద్ద వున్న బ్రిడ్జి పునాదు చేయుట.

మిగిలిన వివరములలో మార్పు లేదు.

(సం) సయ్యద్ బాద్షా మొహియుద్దీన్
సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. (ఆర్. అండ్ బి.)
కాకినాడ సర్కిలు, కాకినాడ.

సాలూరు మునిసిపాలిటీ టెండరు నోటీసు

ఈ క్రింద చూపబడిన పనులకు సీలువేసిన టెండర్లు 28-2-72 తేదీ సాయంకాలము 4-30 గంటలవరకు ఈ దిగువ సంతకము చేసినవారిచే తీసికొనబడి అదేరోజు సాయంకాలము 4-30 గంటలకు టెండరుదార్ల సమక్షమునగాని లేక వారి అనుమతిపొందిన ఏజంట్ల సమక్షమునగాని తెరువఁబడును.

టెండరు ఫారం ఖరీదు : రూ. 5-05 లు

పని పేరు	ఎస్టిమేటు మొత్తం	దరావత్తు సొమ్ము
1) రైల్వే స్టేషను రోడ్డు స్పెషల్ రిపేర్స్	రూ. 11 890/- లు.	రూ. 298/-
2) శివాలయం రోడు Co-B M. వర్షేనుచేయుటకు	రూ. 11,375/- లు.	రూ. 285/-
3) వెటరినరీ హాస్పిటలు వెటకభాగ మూల గల ఎలమును పెలుచేసి నూతని బాగుచేయుట	రూ. 4000/- లు.	రూ. 100/-

టెండరుదారు టెండరుతోపాటు పైన వుదహరించిన దరావత్తు సొమ్మును మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి, టెండర్లు దాఖలు చేసుకొనవలెను, టెండరు అంగీకరించుటకు గాని, నిరాకరించుటకుగాని కొన్నిలు వార్కి అధికారము కలదు.

అంగీకరింపఁబడిన టెండరుదారుడు వదరు దరావత్తు సొమ్మునకు సమానమైన మొత్తము చెల్లించి అగ్రిమెంటు వ్రాయవలెను. దరావత్తు చెల్లించని టెండర్లు నిరాకరింపఁబడును. ఎంటర్ చేయఁదగినవి, వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

(సం) వి ఎస్. దేవర్
కమిషనర్

"ఒక పరిశ్రమలో ఒకే కార్మిక సంఘం"

జెమ్‌షెడ్‌పూర్ సభలో రాష్ట్రపతి ఉద్ఘాటన

జెంషెడ్‌పూర్, ఫిబ్రవరి 12—

రాజకీయ ఆదర్శాల ప్రాతిపదికపై కార్మిక సంఘాలుగా చీలిపోయిన శ్రామికవర్గం ఏకంకావాలని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నేడు కోరారు.

ఈ లక్ష్యం వెంటనే సాధించడానికి బాలాగట్టి చిక్కులు వుంటాయన్న సంగతి తెలుసునని కూడా అన్నాడు.

"వివిధ సందర్భాలకు అనుబంధంగావున్న కార్మికసంఘాలు ఒకచోటికుచేరి ప్రాథమికమైన, కీలకమైన సమస్యలపై యజమానులకు విజ్ఞప్తి చేయడానికి సమష్టి నాయిలో కమిటీ వుండాలని, అయితే చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకొనడంలో వాటివాటి వ్యక్తిత్వాలు విలువుకొనాలని నేను భావిస్తున్నాను" అని ఆయన స్పష్టంచేశారు.

గ్లేసియర్ కార్మిక సంబంధాల పరిశోధనా సంస్థ 14వ స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆలా అన్నాడు.

ఒక పరిశ్రమలో ఒకే కార్మిక సంఘం వుండాలన్న లక్ష్యం సాధించితీరాలంటే కార్మిక నాయకులు ఇప్పుడిప్పుడే గుర్తించుతున్నందుకు సంతోషంగావుందని ఆయన అన్నాడు.

మంగళగిరిలో ఎన్నికల ప్రచారం

మంగళగిరి, ఫిబ్రవరి 12— మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెసు ఎన్నికలకార్యాలయానికి శ్రీ కొత్తి రఘురామయ్య ఎమ్. పి. ప్రారంభోత్సవం చేశాడు. ఈ సమావేశానికి శ్రీ మునగాల మంగయ్య అధ్యక్షత వహించాడు.

శ్రీ అన్నె సంజీవయ్యచౌదరి, శ్రీ అన్నపరెడ్డి వెంకట్రామిరెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి గొరి వీరాంజనేయులు, శ్రీ కొండ అదిశేషు, శ్రీ తిడు వీడు ఉపన్యసించారు. శ్రీ కొత్త రఘురామయ్య మాట్లాడాడు. శ్రీ ప్రగడ అప్పి వీరయ్య వందనముతో సభ ముగిసింది.

చుట్టుప్రక్కల 20 గ్రామాలనుంచి కాంగ్రెసు కార్యకర్తలు అనేక మంది హాజరయారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రచార సభ

మంగళగిరి శాసనసభ నియోజకవర్గ యిండిపెండెంటు అభ్యర్థి శ్రీ గుజ్జుల సింగారిరెడ్డి ఎన్నికల ప్రచారసభ ఇక్కడి నేషనల్ మున్సిపల్ పార్కు అధ్యక్షుడు మొహమ్మద్ ఖలీల్ అహమ్మద్ అధ్యక్షతన ప్రారంభమైనది.

తిరుచిలో నిరెండు కలపడిపోయి, ఒక పెయింట్ షాపు అగ్నిప్రమాదానికి గురై నాయి. నష్టం అయిదులక్షల రూపాయలు.

వివిధ రాష్ట్రాలలో తిరుగుబాటుదార్ల బహిష్కరణ

కొత్త కాంగ్రెసు నిర్ణయం

బెంగుళూరు, ఫిబ్రవరి 12— మైసూరు శాసన సభకు పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులపై పోటీ చేస్తున్నందుకు 23 మంది అధికార కాంగ్రెసు నాయకులను పార్టీనుంచి మైసూర్ సి. సి. సి బహిష్కరించింది.

ఈ విషయాన్ని మైసూర్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ ఉర్సు ప్రకటించాడు.

రాజస్థాన్‌లో పదిమంది కాంగ్రెసువాదుల బహిష్కరణ

జైపూర్, ఫిబ్రవరి 12 — రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎస్. ఎస్. ఆదార్యను, ఇంకా పదిమంది శాసన సభ్యులను పార్టీనుంచి బహిష్కరిస్తున్నట్టు సి. సి. సి. ప్రకటించింది

అధికార అభ్యర్థులపై పోటీ చేస్తున్నందుకు సి సి సి. ఈ నిర్ణయం గైకొన్నది.

మహారాష్ట్రలో 24 మంది బహిష్కరణకు యత్నం

బొంబాయి, ఫిబ్రవరి 12 — శాసనసభ ఎన్నికలలో అధికార అభ్యర్థులపై పోటీచేయడానికి నామినేషను వేసినందుకు కనీసం 24 మంది తిరుగుబాటుదార్లను పార్టీనుంచి బహిష్కరించడానికి మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సంకల్పించింది.

సైప్రస్‌లో అంతర్యుద్ధ ప్రమాదం

నికోసియా, ఫిబ్రవరి 12— గ్రీకు ప్రభుత్వం అర్చిబిషప్ మకారియోస్ తిరస్కరించడంతో సైప్రస్‌లో అంతర్యుద్ధం ప్రారంభమయ్యే అవకాశాలు హెచ్చుఅయినాయి.

గ్రీకు ఉపమంత్రి కాన్‌స్టంటైన్ వన్యటకాస్ వంపించిన అల్టిమేటమ్ పూర్తిగా ఆమోదయోగ్యం కాని, అవమానపూరితమైన ధోరణిలో కనబడి ప్రెసిడెంట్ తిరస్కరించినట్లు సైప్రస్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.



తూర్పు ఆఫ్రికన్ రైల్వేలకు ఇండియా సప్లయి చేసిన 16 పెట్రోలు టాంక్ వ్యాగన్లు మొంబాసా రేవులో దించుతున్న దృశ్యం

వివిధ రాష్ట్రాలలో 32 మంది ఎన్నిక

మేఘాలయ ముఖ్యమంత్రి సంగ్మాపై పోటీగా ఎవరూ నామినేషన్ వేయలేదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—

మేఘాలయ శాసనసభకు పోటీ లేకుండా ముఖ్యమంత్రి కెప్టెన్ సంగ్మా, అల్ పార్టీ హిల్‌లీడర్స్ కాన్ఫరెన్స్‌లోని ఇరువురు సభ్యులు ఎన్నిక కావడంతో దేశంలోని వివిధ అసెంబ్లీలకు పోటీ లేకుండా ఎన్నికైన వారి సంఖ్య నేటితో 32 కి పెరిగింది.

గారో కొండలలో విజయనియోజకవర్గం నుంచి కెప్టెన్ సంగ్మా, శ్రీ ఎస్. సంగ్మా, నామినేషన్ల పరిశీలన నేడు ముగిసింది. వారికి పోటీగా ఎవరూ నామినేషను వేయనందువల్ల వారే ఎన్నిక అవుతారు

నామినేషన్ల ఉప సంహరణకు సోమవారం గడువు.

పంజాబ్‌లో 936 మంది నామినేషన్ల దాఖలు

చండీఘర్, ఫిబ్రవరి 12— పంజాబ్ శాసనసభకు 104 సీట్లకు 936 మంది నామినేషను వేసినట్లు నేడు తెలియచేసిన సమాచారంద్వారా తెలుస్తుంది.

నామినేషన్ల దాఖలకు నిన్నటితో గడువు ముగిసింది.

పరిశీలన నేడు జరుగుతుంది. 14 వ తేదీ లోగా నామినేషన్లు ఉపసంహరించుకొనవచ్చు.

శాసనసభా దాఖలు ప్రకారం మధ్యప్రదేశ్‌లో నామినేషన్లు వేసినవారి సంఖ్య 14118 పెరిగింది.

పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టుల ఫ్రంట్

261 స్థానాలలో నామినేషను దాఖలు

కలకత్తా, ఫిబ్రవరి 12 — ఎన్నికలు బెంగాలీలో మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన ఉన్న ఎడు పార్టీల ఫ్రంట్ తరపున 261 మంది నామినేషను దాఖలు చేశారు. వీరిలో 220 మంది మార్క్సిస్టులు ఉన్నారు.

మిగిలిన 19 స్థానాలలో ఇండిపెండెంటు బలపర్చుటంగాని, ఫార్వర్డు బ్లాకులో సీట్ల సర్దుబాటు చేసుకోవడంగా జరిగింది

ప్రస్తుతం మిగిలిన ఆరు పార్టీలలో ఆర్. ఎస్ పి. 17, ఎస్. యు. సి. 13, ఆర్. సి పి ఐ. 3, ఫార్వర్డు బ్లాక్ (మార్క్సిస్టు) 3, వర్కర్సు పార్టీ 3, విప్లవ బంగ్లా కాంగ్రెసు 2 స్థానాలలో పోటీ చేస్తున్నాయి.

ఇండియాలోని పాక్ యుద్ధ ఖైదీలు

భుట్టో వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2— కరాచీలో రెండు రోజులపాటు పర్యటించిన అనంతరం ప్రెసిడెంటు భుట్టో నేడు ఢిల్లీలో లాహోర్ చేరుకున్నారు.

ఇండియానుంచి యుద్ధఖైదీలు, పౌరులను త్వరగా విడుదల చేయించవలసిందిగా సైనికుల కుటుంబాలవారు ఆయనకు విజ్ఞప్తి చేశారు.

యుద్ధ ఖైదీలను స్వదేశానికి త్వరలో పంపించుకొనడానికి చేయవలసిందంతా చేస్తున్నానని "వచ్చే నెలలో" జరగవచ్చునని అని అన్నాడు.

పాకిస్తాన్‌లో సైనిక శాసనం రద్దు

ఈ సంవత్సరంలోగా సంభవమని భుట్టో ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12— ఈ సంవత్సరంలోగా దేశంలో సైనిక శాసనం రద్దు చేయగలమని పాకిస్తాన్ ప్రెసిడెంటు భుట్టో నేడు ప్రకటించినట్టు రేడియో పాకిస్తాన్ చెప్పింది.

అయితే ఎప్పుడు రద్దుచేసేది తేదీ చెప్పలేదు.

నేషనల్ అసెంబ్లీ సమావేశపర్చగల నని, రాష్ట్రాంగాన్ని రూపొందించగలనని పీపుల్స్ కార్యకర్తల సమావేశంలో అన్నాడు.

పాకిస్తాన్‌లో లక్షలాది బెంగాలీల దుస్థితి

సమితి ప్రత్యేక దూతకు బంగ్లా మంత్రి సమద్ వివరణ

ఢాకా, ఫిబ్రవరి 12— పాకిస్తాన్‌లో హీనంగా బ్రతుకుతున్న అక్షలాదిమంది బెంగాలీలను పునరావాసం కల్పించడంలో ఎలక్షనుకి ఉపయోగించవలసినంత బంగ్లాదేశ్ విదేశ వ్యవహారాల మంత్రి అబ్దుస్ సమద్ నేడు సమితి ప్రధానకార్యదర్శి ప్రత్యేక ప్రతినిధి జుల్సీకారికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ సమద్ నేటి సాయంత్రం ఆయనతో దాదాపు గంటసేపు సంభాషించారు.

చేయగలమని పాకిస్తాన్ ప్రెసిడెంటు భుట్టో నేడు ప్రకటించినట్టు రేడియో పాకిస్తాన్ చెప్పింది.

అయితే ఎప్పుడు రద్దుచేసేది తేదీ చెప్పలేదు.

నేషనల్ అసెంబ్లీ సమావేశపర్చగలనని, రాష్ట్రాంగాన్ని రూపొందించగలనని పీపుల్స్ కార్యకర్తల సమావేశంలో అన్నాడు.

గైసియార్డి ఢాకా పర్యటన

ఢాకా, ఫిబ్రవరి 12— సమితి ప్రధాన కార్యదర్శి ప్రత్యేక దూత గైసియార్డి ఢాకా నగరం పొరిపేరలలోని మీర్‌పూర్‌లో పర్యటించారు.

బెంగాలీ, బీహారీ మహమ్మదీయులమధ్య పెద్ద ఎత్తున కొట్లాటలు జరిగినట్టు, బీహారీ ముస్లిములు హత్య గావింపబడినట్టు వచ్చిన వార్తలకు తనకు ఆధారం కనిపించలేదని అన్నారు.

రాశిఫలం

14-2-1972 సోమవారం

1893 శక మాఘ 25

రాహుకాలం: ఉదయం 7.30 నుంచి 9.00 గంటలవరకు.

దుర్ముహూర్తం నుండి 12.45 నుంచి 1.31 వరకు. 3.04 నుంచి 3.50 వరకు

వర్జ్యం: రాత్రి 7.07 నుంచి 8.38 గంటలవరకు.

దక్షిణాయనం: ఉదయం 7.55, అమావాస్య నేడవ 5.59, శ్రవణం సాయంత్రం 3.19, దైనందిన కార్యాలను చేపట్టడానికి శుభం.

జన్మదినఫలం: శత్రువులచే చుట్టుకొనుంటేవారు, శత్రువులచేత మోసగింపబడి నష్టపడేవారును అవుతారు. మీతో మిత్రులను చేర్చండి. జీవితంలో ఉత్తమ భాగ్యము లను యత్నించండి. ప్రతి పనిలోను మంచి చెడులను గమనించి ప్రవేశించండి, సాధారణ వ్యవహారములను చేపట్టండి.

మేషం: అధికారులను కలవండి. కఠినంగా మాటాడకండి. పనిలో కనుక అధికం, కొన్ని అంశాలలో మాత్రమే విజయం. స్థిర ఆదరాభిమానాలను యత్నించవలసిన సమయం.

వృషభం: ఎదుటి వారిగ్రహించగా మెలగండి. గురుదొక్కడే బంధువు, మిత్రులను గమనించి మెలగండి. కుటుంబ కలహ నష్టాలు తరించవలసిన వస్తుంది. తీరా వృద్ధులు మనశ్శాంతిని చెడుతారు. ప్రయాణాలు చేయండి.

మిథునం: సేవకులతో వివాదపడకండి. దూరంనుంచి వచ్చే వార్తలు మనస్సుకు చికాకు ఇస్తాయి. మిత్రులను శ్రేయస్సు కలవండి. నూతన కార్యక్రమాలను చేపట్టండి, ధనవ్యయం.

కటకం: మిత్రులను, శ్రేయస్సు కలవండి. బంధుబాధి. ఆరోగ్యం సామాన్యం ఖర్చులను పెంచకండి. దైవిక కార్యాలను చేపట్టండి. దుష్టులను కనిపెట్టి వుండండి.

సింహం: కఠినంగా మాట్లాడి కష్టనష్టాలు పొందకండి. అధికారులను, పెద్దలను కలవండి. అనుకూలంగావున్న పనులను మాత్రమే యత్నించండి ఆరోగ్యం సామాన్యం.

కన్య: గురు దొక్కడే బంధువు. ఎదిన్న పనిలో మీకు మనశ్శాంతి లభించదు. ఖర్చులు పెంచకండి. గౌరవానికి ప్రాధాన్యతను కల్పించండి. దైవిక కార్యాలను చేపట్టండి.

తుల: మిశ్రమఫలం. ప్రయాణాలు లాభిస్తాయి సేవకులతో వివాదపడకండి. మిత్రులను, శ్రేయస్సు కలవండి. దంపతుల మధ్య కలహాలు వస్తుంది. ఖర్చులను పెంచకండి.

వృశ్చికం: స్వకార్యాలను యత్నించండి మిత్రులు, శ్రేయస్సు, సహకరిస్తారు. ఋణభారం. దుష్టులను కనిపెట్టండి. జరగవలసిన పనులు.

ధనస్సు: కఠినంగా మాటాడకండి. ఆరోగ్యం గురించి శ్రద్ధవహించండి. అధికారులను, పెద్దలను కలవండి. ఉద్రేకంవదిలి మానసిక శాంతికి యత్నించండి. దైవిక కార్యాలను మాత్రమే చేపట్టండి.

మకరం: గురు దొక్కడే బంధువు. వృద్ధులు కుటుంబంలో మనశ్శాంతి చెడుపుతారు. సేవకులతో వివాదపడకండి. ప్రయాణాలు లాభిస్తాయి. కొద్ది పనులలో ధనలాభం యత్నించండి.

కుంభం: శుభవార్తలు వినండి. మిత్రులు, శ్రేయస్సు శాంతికి దోహదపడతారు. అధికారులను కలవండి. యుక్తిగా పనులను సాధించండి. ప్రయాణాలు లాభిస్తాయి కార్యాలలో అభివృద్ధికి యత్నించండి

మీనం: బంధువులు, మిత్రుల శ్రేయస్సహకరిస్తారు. శుభవార్తలతో ఆనందించండి ప్రయాణాలు లాభిస్తాయి. ధనలాభం లేదు. దుష్టులను గమనించండి. సుఖం అధికం.

—చల్లావారు.

మాంటిస్సోరి శిశు విద్యాలయంలో లలితకళా విభాగం

సముచిత సహాయం లభించగలదని సాంకేతిక శాఖ డైరెక్టర్ హామీ

విజయవాడ, ఫిబ్రవరి 12— స్థానిక మాంటిస్సోరి శిశువిద్యాలయంలో లలిత కళా విభాగం అభివృద్ధికి సముచిత సహాయ సహకారాలు లభించగలవని రాష్ట్ర సాంకేతిక శాఖ డైరెక్టర్ శ్రీ టి. ఆర్. దాస్ నేడు హామీనిచ్చారు.

శ్రీ టి. ఆర్. దాస్ కు నేటి ఉదయం మాంటిస్సోరి విద్యాలయంలో వసతం జరిగింది. విదేశ పర్యటనను విజయవంతంగా ముగించుకొని వచ్చిన శ్రీ టి. ఆర్. దాస్ రాష్ట్రంలో సాంకేతిక విద్యాభివృద్ధికి చేసిన విశిష్ట సేవలను కొనియాడుతూ మాంటిస్సోరి శిశువిద్యాలయం కమిటి కార్యదర్శి శ్రీ కె.వి.ఎన్.ఎన్. ప్రసాదరావు సన్మాన పత్రాన్ని సమర్పించారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. కోటేశ్వరమ్మ స్వాగతం పలుకుతూ 1970 ఆగస్టు 15వ తేదీన లలితకళా విభాగం ప్రారంభించినట్టు తెలిపారు.

పిల్లల్ స్వయం, టైపురైటింగ్‌లో శిక్షణ గడుపుతున్నారని ఇందుకు విశేష వ్యయ ప్రయాసం లోనుకావలసి వస్తున్నదని అని వివరించారు.

విద్యార్థులు విద్యార్థినులు సాంస్కృతికప్రదర్శనలు ఇచ్చారు. బాలికలు, టాగోర్ కీర్తనలలో పెద్దలు పాటలలో జనరంజకులు పొందిన సమయ, కుమారి ఉమ నృత్య ప్రదర్శనలు ఎన్నదగినవిగా వున్నాయి.

నల్లగొండ జిల్లాలో 1,218 పోలింగ్ కేంద్రాలు

కలెక్టరు శ్రీ ఓబయ్య వెల్లడి

నల్లగొండ, ఫిబ్రవరి 13— నాగార్జున సాగర్‌లో గతనెల 31న జరిగిన నల్లగొండ జిల్లా గెడిచెర్ ఆఫీసర్ల ఎన్నికల శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టరు శ్రీ కె. ఓబయ్య మాట్లాడుతూ ఎన్నికల పోలింగు సమయంలో విస్పష్టికంగా అధికార విధులను నిర్వహించవలసిందని ప్రిసైడింగ్ ఆఫీసర్లను పోలింగు ఆఫీసర్లను కోరారు.

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో 1218 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు అయన తెలియచేశారు. ఎన్నికల పోలింగు సమయంలో నిర్వహించవలసిన విధులను వివరించి వాటిని రూల్స్‌ప్రకారం అమలుపరచ వలసిందని కలెక్టర్ శ్రీ ఓబయ్య జ్ఞప్తిచేశారు. గాంధీజీకల పరిపక్షణకు నిర్విఘ్నంగా పోలీసు గస్తీ ఏర్పాటుచేయడం జరుగుతుందని అయన చెప్పారు. జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ సి. పి. వినియోగ్స్ ఎన్నికల నిర్వహణకు అనుసరించవలసిన పద్ధతిని వివరించి నిర్విఘ్నంగా నిర్వహణకు ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని అధికారులను కోరారు.

సమావేశంలో, నాగార్జునసాగర్‌లోని అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. మిర్యాలగూడ ఆర్. డి. వో. శ్రీ అనంతసింగ్, ప్రిసైడింగ్ ఆఫీసర్ పోలింగు అధికార్లు ఎన్నికల తరగతులను ఏర్పాటు చేశారు.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

మార్కాపురం మున్సిపాలిటీ

మార్కాపురం మున్సిపాలిటీకి చెందిన (1) కాయగూరల మార్కెటు (2) చేపల మార్కెటు (3) పేట లక గొర్రె మరియు ఇంటి పరిశీలనలు 1-4-72 నుండి 31-3-73 వరకు రుసుములు వసూలు చేసుకొను హక్కును మరియు బస్ స్టాండు పి 10 రూపాయలను 1-4-72 నుండి 31-3-73 వరకు నెలసరి అద్దెమీద అక్రమించుకొని ఉపయోగించుటకు మున్సిపలు ఆఫీసువద్ద 28-2-72 తేదీ ఉ॥ 10 గం॥నుండి ఈ దిగువ సంతకము చేసినవారిచేగాని లేక వారి అధికారము పొందినవారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. పాట వారైన వేలమీద వారు పాట మొత్తములో 25 శాతం వెంటనే చెల్లించవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళల మున్సిపలు మేనేజరుగారి వద్ద నుండి తెలుసుకొనవచ్చును.

పాట కంపరిడ్డు.
కమిషనరు ఇంచార్జు.
మార్కాపురం మున్సిపాలిటీ.

వేలం నోటీసు

రామవరం గ్రామ పంచాయితీ

తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రపురం తాలూకా, రామవరం గ్రామ పంచాయితీ తాలూకు కొద్దుబిట్ల ఎలపాయం అను భవించే హక్కును పదవ గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు వారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని తి 25.2.1972వ రోజు శుక్రవారం మధ్యాహ్నం గం॥2.00లకు గ్రామపంచాయితీ కార్యాలయమువద్ద బహిరంగముగా వేలం వేయబడును. వేలం కాలపరిమితి తి. 1-1-1972 నుండి 31-12-1974 వరకు. ఇతర వివరములు, వేలం షరతులు వగైరా ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

(సం) వి. అప్పారావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
10-2-1972

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ప్రజా పనుల శాఖ)

టెండరు నోటీసు

(రెండవ పిలుపు)

నెం. 264 m/DB/SD2

ఈ క్రింద నుదహరించిన పనులు చేయుటకు దిగువన్న క్లాసు III మరియు ఆ పైన క్లాసు కంట్రాక్టరుల నుండి మరియు పేరుపొందిన సంస్థలనుండి బిడ్డీలు ఫారములలో సూపరింటెండింగు ఇంజనీరు (P. W. D.) శ్రీకాకుళం సర్కిలు, శ్రీకాకుళము కార్యాలయములో తేది 22-3-72 సాయంకాలము 4 గం॥ల వరకు సీలువేసిన టెండర్లు కోరఁబడుచున్నవి.

పని పేరు	టెండరు తేదీ	దరావత్తు సొమ్ము	కంట్రాక్టు వివరము	పని చేయుటకు కేటాయించిన కాలం	టెండరు ఫారం ధర అమ్మకపు పన్నుతో సహా	టెండరు ఫారంలకు దరఖాస్తు అఖరి తేది	టెండరు ఫారములు ఇచ్చు తేది
శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి తాలూకా పారాది అనకట్ట నుండి ఎడమకాల్వ త్రవ్వుటకు	22-3-72	రు. 5500/-	లంప్‌సమ్	18 మాసములు	రు. 30-00	15-3-72	12-3-72 నుండి 20-3-72
శ్రీకాకుళం జిల్లా బొబ్బిలి తాలూకా పారాది అనకట్ట నుండి కుడికాల్వ త్రవ్వుటకు	23-3-72	రు. 4250/-	లంప్‌సమ్	18 మాసములు	రు. 30-00	15-3-72	12-3-72 నుండి 20-3-72

టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., శ్రీకాకుళం సర్కిలు, శ్రీకాకుళంవారి కార్యాలయమునకు తే 22-3-72 ది 4 గంటలకు అందునట్లుగా పంపవలయును. టెండర్లు అదేరోజున సాయంకాలము 4-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల లేక వారి ఏజంట్ల సమక్షమున తెరువఁబడును.

పనికి సంబంధించిన టెండరు పత్రములు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో పనిచేయు వేళలందు తేది 12-3-72 నుండి ప్రతి ఒక్కంటికి రూ 30-00 (అక్షరములు ముప్పది రూపాయల తొంబదిపైసలు) చొప్పున చలానాద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి., పార్వతీపురం డివిజను, పార్వతీపురంకు చెందునట్లుగా పి. డబ్ల్యు. డి. III అకౌంట్ రెమిటెన్సు ఎకౌంటుకు చెల్లించి, చలానా దరఖాస్తులకు జతపరచి పొందవచ్చును. చలానా లేని దరఖాస్తులు చెల్లనివవు. టెండరు పత్రములు పోస్టు ద్వారా పంపఁబడవు. టెండరు షెడ్యూలు పారములు టెండరుదారు స్వయముగా ఈ ఆఫీసులో పొందవలెను. టెండరుపత్రమునకు చెల్లించు మొత్తము రూ 30-00 లు ఎట్టి పరిస్థితులందును వాపసు ఇవ్వఁబడదు.

టెండరు పత్రములకు దరఖాస్తు తేది 15-3-72 లోపుగా అందునట్లుగా పంపవలయును. సాధారణముగా తేది 15-3-72 దాటి చేరిన దరఖాస్తులు అంగీకరింపఁబడవు. దరావత్తు సొమ్ము (పి. డబ్ల్యు. డి) రెవిన్యూ డిపాజిట్ హెడ్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. పార్వతీపురం డివిజను, పార్వతీపురంకు చెందునట్లుగా ట్రెజరీ చలానా రూపములో కట్టి టెండరు షెడ్యూలుకు చలానా తప్పనిసరి పంపవలెను.

సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., శ్రీకాకుళం సర్కిలు, శ్రీకాకుళం వారికి కొన్ని లేక అన్ని టెండర్లను కారణము తెలియపర్చవలసినదనుగా లేకుండగనే తిరస్కరించుటకు అధికారమున్నది.

(సం) డి. సంజీవరాజు.
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
శ్రీకాకుళం సర్కిలు, శ్రీకాకుళం.

పొదిలితాలూకాలో 5 లక్షల వ్యయంతో చెరువుల త్రవ్వకం

పెదారికట్ల సభలో జిల్లా కలెక్టరు వెల్లడి

పొదిలి, ఫిబ్రవరి 13—

పొదిలి మెట్ట తాలూకాకు చెందిన వేమవరం, నరసాపురం, తాడివారిపల్లెలలో అయిదు లక్షల రూపాయల వ్యయంతో చెరువులను త్రవ్వనున్నట్టు ఒంగోలు జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య మొన్న పెదారికట్ల సభలో వెల్లడించారు.

పెదారికట్ల గ్రామంలో అరవై అక్షరాలతో రాగిరాగుమీద నిర్మింపనున్న చెరువుకు కలెక్టరు శ్రీ చంద్రయ్య శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ ఎస్. కాశిరెడ్డి అధ్యక్షత వహించారు.

పౌర సమాచారశాఖాధికారి శ్రీ బి. రామారావు వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ఈ సందర్భంగా జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసరు శ్రీ వి. గోపాలరావు ఏర్పాటుచేసిన రాగి, అమృతాల ఎక్స్‌పోజిషనును కలెక్టరు తిలకించారు.

అదేరోజున పొదిలిలో షెడ్యూల్డ్ జాతుల వారికి నిర్మిస్తున్న 20 గృహాల కాలనీకి కలెక్టరు శంకుస్థాపన చేశారు.

చంద్రయ్య నగరం

మార్కాపురం, ఫిబ్రవరి 13— ఇటీవల ఇక్కడి లైబ్రరీ సెక్షన్ మార్గంలో హరిజనులకు, వెనుకబడిన జాతులవారికి గృహనిర్మాణ పథకంకింద నిర్మించిన కాలనీకి ఒంగోలు జిల్లాకలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య శంకుస్థాపన చేశారు.

ఈ కాలనీ నిర్మాణం సమస్య సత్వర పరిష్కారానికి భూస్వామి శ్రీ కుందగిరి పాపిరెడ్డి ఎది ఎకరాల స్థలాన్ని ఇచ్చినందుకు కలెక్టరు తన కృతజ్ఞతలను తెలిపారు.

ఈ స్థలసేకరణలో గట్టి కృషిచేసి కాలనీకి శంకుస్థాపనచేసిన శ్రీ చంద్రయ్యపేర "చంద్రయ్య నగరంకాలనీ"గా దీనికి నామకరణమొనర్చవలసినదిగా పబ్లికులు కోరారు.

డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. ఓంకారం పేరలకు గృహవసతిని కల్పించడంలో, జీవనోపాధిని కల్పించడంలో కలెక్టరు శ్రీ చంద్రయ్య ఎక్కువ శ్రద్ధతీసుకొన్నారని, ఆయన కృషివల్లనే అవినందించి పబ్లికుల మాదనల మేరకు కృషివల్లగలమని తెలిపారు.

విద్యార్థి సంఘం

మార్కాపురం, ఫిబ్రవరి 13— స్థానిక శ్రీ భావనీ కనకయ్యపేట్యా అప్పు, వైస్ కాలేజి విద్యార్థుల సంఘానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సభకు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన వహించారు. ప్రధాన అతిథి శ్రీ కె. చంద్రయ్య గురించి ఎద్యాలను తెలిపారు.

కాలేజి కమిటీ సెక్రటరీ కాశారావు వందనసమర్పణతో తర్వాతీసుకోవలసిన కలెక్టరును అర్థించారు.

పిఠాపురంలో కల్తీ పాలు

అమ్మిన వ్యక్తికి వెయ్యి రూపాయల జరిమానా

పిఠాపురం, ఫిబ్రవరి 13— స్థానిక బుడిషియల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ మొన్న కల్తీపాలు అమ్మిన వారికి ఒకరికి వెయ్యి రూపాయల జరిమానా, అరు నెలల కఠిన శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్‌ను పిఠాపురం మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. సిహెచ్. విజయరాజు దాఖలుచేశారు.

ములుగు సమితిలో

ట్యూబెక్టమీ శిబిరం

హైదరాబాద్, ఫిబ్రవరి 13— ములుగు పంచాయతి సమితిలో వరంగల్ జిల్లా కుటుంబనియంత్రణ విభాగం ఇటీవల సామూహిక ట్యూబెక్టమీ శస్త్రచికిత్సా శిబిరాన్ని నిర్వహించారు.

గుర్తించిన 500 శస్త్రచికిత్సల లక్ష్యాన్ని పూర్తిచేశారు. ఈ శిబిరంలో మహిళా డాక్టరు శ్రీమతి సోమశేఖరమ్మతోపాటు, ములుగు వైద్యశాఖాధికారి డాక్టర్ ఎం. శ్రీధరరావు నాయకత్వంలో అనుగుడు డాక్టర్లు పాల్గొన్నారు.

శస్త్రచికిత్స చేయించుకున్న మహిళలకు ఉచిత భోజన వైద్య సౌకర్యాలతోపాటు 15 రూపాయల రొక్కం, రాకపోకల ఖర్చులు అందజేశారు.

ఆదోనిలో స్టేట్ బ్యాంకి

సిబ్బంది సమావేశం

ఆదోని, ఫిబ్రవరి 13— స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మానేజింగ్ సిబ్బంది ప్రాంతీయ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

స్టేట్‌బ్యాంక్ డిప్యూటీ సెక్రటరీ, కోశాధికారి శ్రీ పి. యస్. వైద్య, చీఫ్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె. యస్. టి. పాణి, శ్రీయుతులు వి. వి. రమణారావు, ఏ. ఆర్. మూర్తి, హనుమంతరాజు ఈ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ పి. యస్. వైద్య అధ్యక్షత వహించారు. ఆదోని స్టేట్‌బ్యాంక్ ఎజంటు శ్రీ వి. సత్యనారాయణ స్వాగతం చెప్పారు. సమితిలో వున్న స్టేట్‌బ్యాంక్ శాఖల ఎజంటు 20 మందికి పైగా ఈ సమావేశం పాల్గొన్నారు. హైదరాబాద్ సర్కిల్ సూపర్ వైజింగ్ అధికారుల సంఘం శ్రీ కె. వి. కె. మురిహరి కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ పి. సత్యనారాయణ వందన సమర్పణం చేశారు.

ఐ. ఎల్. టి. డి. సంస్థ ప్రగతిశీల సేవలు

హైదరాబాద్‌లో గాంధీమందిరం నిర్మాణం

హైదరాబాద్, ఫిబ్రవరి 13— ఐ. ఎల్. టి. డి. గ్రూపుకుచెందిన సంస్థలు ఇచ్చిన రెండులక్షల 25 వేల రూపాయల విరాళంతో నిర్మితమైన గాంధీ శతజయంతి హాలుకు మొన్న ఇక్కడి ఆంధ్ర మహిళా సభ ఆవరణంలో రాష్ట్ర గవర్నరు శ్రీ అంబూభాయ్ పటేల్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సంస్థల బాధ్యతను శ్రీమతి దుర్గా భాయ్ దేశ్‌ముఖ్ వహించారు.

ఆంధ్రగ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన అతిమెరికం సిగరెట్లు పొగాకు ఉత్పత్తిలో అగ్రస్థానం వహిస్తున్న ఐ. ఎల్. టి. డి. సంస్థ విదేశ మారకద్రవ్యం సంపాదనలో ప్రముఖపాత్ర వహిస్తున్నది.

వ్యవసాయ రంగంలో ఐ. ఎల్. డి. సంస్థచేసిన ప్రత్యేక సేవలకు ప్రశంసా సూచికంగా భారతీయ వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్యవారు ఈ సంస్థకు కడచిన ఏప్రియల్ నెలలోనే ఒక అవార్డు ఇచ్చారు.

ఐ. ఎల్. టి. డి. సంస్థ సిగరెట్లు పొగాకు ఎగుమతిని మొదటిసారిగా 1933లో ప్రారంభించినది. నేడు ఈ సంస్థ పాలీనా పదికోట్ల రూపాయల మేరకు ఎగుమతి చేస్తున్నది. ఈ ఎగుమతుల సందర్భంగా ఐ. ఎల్. టి. డి. సంస్థకు, దాని సోదరసంస్థ ఇండియా టుబాకో కంపెనీ తోడ్పడుతున్నది.

ఉత్పత్తిచేసిన లీఫ్‌టుబాకో విషయంలో చేసిన అద్వితీయమైన కృషికి ఐ.ఎల్.టి.డి. సంస్థకు 1966.67 కాలానికి కేంద్ర ప్రభుత్వంవారు యోగ్యతాపత్రాన్ని ఇచ్చారు. కేంద్రప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 19595 ఐ. ఎల్. టి. డి సంస్థ ప్రయోగాలను ప్రారంభించింది. ఈ రాష్ట్రాలలోని పాధారణమైన భూములలో పెంచిన పొగాకు రాష్ట్రీయ అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా వుండడం, ఈ ప్రయోగాల పాధాన్యానికి నిదర్శనం.

నిజామాబాద్‌లో వ్యవసాయసాంకేతిక విద్యాసంస్థ

శ్రీ రామగోపాలరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 13— మెదక్ జిల్లా సిద్దిపేటలో పారిటెక్నిక్ కళాశాల నెలకొల్పడానికి ముందే, నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ పారిటెక్నిక్‌ను నెలకొల్పవలని పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.

తెలంగాణాలో మిగతా ప్రాంతాలకన్న ముందు, వ్యవసాయ రంగంలో ఉన్నతంగా వున్న నిజామాబాద్ జిల్లాలోని బోధన్, నిజామాబాద్ ప్రాంతాలకు వ్యవసాయ పారిటెక్నిక్ అవసరమని ఆయన అన్నారు.

తిరిగి ఎన్నికలలో గెలుపొందేందుకు పాంతేతిక విద్యాశాఖ మంత్రి తమ నియోజక వర్గమైన సిద్దిపేటలో పారిటెక్నిక్ ఏర్పాటు చేయజూస్తున్నారని శ్రీరామగోపాల రెడ్డి విమర్శించారు.

చెరకు కనీస ధర విషయంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 13— రాష్ట్రంలోని పంచదార ఫ్యాక్టరీలు చెరకు రైతులకు ఒక్కింటికి నూరు రూపాయలుగా నిర్ణయించాలని ప్రభుత్వం అడేశించాలని రాష్ట్ర సహకార పంచదార ఫ్యాక్టరీల సమాఖ్య అధ్యక్షులు, ప్లాంటేషను సభ్యులు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇంతకంటె ఎక్కువధర చెల్లించగలిగిన ఫ్యాక్టరీల విషయంలో టన్నుకు 110 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వం అడేశించవచ్చునని శ్రీ రామగోపాల్ రెడ్డి పేర్కొనారు.

ఉస్మానియా విద్యార్థి రచయితల సంఘంచే గోష్ఠి నిర్వహణ

హైదరాబాద్, ఫిబ్రవరి 13— ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి రచయితల సంఘం వారు ఈ నెల 20 వ తేదీన విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో తెలుగు కథా వికాసపై 'సెమినార్'ను నిర్వహిస్తారు.

ఉత్సాహమున్నవారు ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల విద్యార్థులు, విద్యార్థులు, జిల్లా కళాశాలలలోనివారు ఈ గోష్ఠిలో పాల్గొనవచ్చు.

గోష్ఠిలో ఈ కింది విషయాలపై వ్యాసమర్పణ జరుగుతుంది.

కథ—విప్లవ ధోరణులు, రచయితలు, సరళభాషా ప్రభావం, పరిణామం.

ఒంగోలు బార్ అసోసియేషన్

కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు, ఫిబ్రవరి 13— స్థానిక బార్ అసోసియేషన్ కార్యవర్గానికి ఈ కిందివారు ఏకగ్రీవంగా మొన్న ఎన్నికయ్యారు:

అధ్యక్షులు: శ్రీ గాదంకి సత్యనారాయణ, కార్యదర్శి: శ్రీ ఎ. వి. రాధాకృష్ణమూర్తి, లైబ్రరీయన్: శ్రీ వి. రామచంద్రరావు.

కార్యవర్గ సభ్యులు: సర్వశ్రీ జె. రాధాకృష్ణమూర్తి, ఎన్. శ్రీనివాసరావు ఎం. మల్లయ్య, జి. సత్యనారాయణస్వామి,

చిన్న మొత్తాల పొదుపు క్రింద సేకరించిన లక్ష రూపాయలను చెక్కును నేషనల్ సేవింగ్స్ కేంద్ర సలహా మండలి సభ్యురాలు శ్రీమతి జ్ఞానమారికి అందజేస్తున్న నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ కె. ఓబయ్య.

రామన్నపేట సమితి ప్రాంతంలో హరిజనవాడ

60 వేల వ్యయంతో నిర్మించే కాలనీకి శంకుస్థాపన

నల్లగొండ, ఫిబ్రవరి 13— రామన్నపేట సమితిలోని పెద్దాయగూడెం గ్రామంలో 33 హరిజన గృహాలు నిర్మించే కాలనీకి ఇటీవల షెడ్యూలు కులాలు, తెలంగాణ గృహ సహకార సమాఖ్య మానేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ శంకుస్థాపన చేశారు. ఈ కాలనీల నిర్మాణానికి రూ 60,000లు ఖర్చు వుంటుంది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఈ సంవత్సరం 55,646 గృహాలను పైకులాలవారికి నిర్మించనున్నట్లు తెలియ జేశారు. ఇందుకు పదిగోల్లు రూపాయల వ్యయం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నిర్మాణపనులు అనుకున్న కాలంలో పూర్తిచేయాలని ఆయన అధికారులను కోరారు.

రూ 50 లక్షల వ్యయంతో ఈ సంవత్సరం నల్లగొండ జిల్లాలో 2,675 ఇండ్లు నిర్మిస్తున్నట్లు కలెక్టరు శ్రీ కె. ఓబయ్య వివరించారు. జిల్లాలోని 25 వేల ఎకరాల భూమిలేని పేదలు, హరిజనులకు పంచిపెట్టనున్నట్లు ఆయన తెలియజేశారు.

చిన్నరైతుల అభివృద్ధి ఎజన్సీ, పన్నుకాని రైతులకు ఆవులను, వ్యవసాయాభివృద్ధికి ఋణసౌకర్యాలను కలగజేసే పథకాన్ని తయారుచేసినట్లు ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ చెప్పారు.

గ్రామసర్పంచ్ శ్రీ జగారెడ్డి ప్రసంగిస్తూ గ్రామంలో ఎత్తుపు అనువైన స్థలాన్ని నిర్మించాలని గొట్టపు బావులను ఏర్పాటుచేయాలని కలెక్టరు కోరారు.

రామన్నపేట సమితి అధ్యక్షులు శ్రీ అనంతరెడ్డి కూడా సభలో ప్రసంగించారు.

పల్లెలు: బస్తీలు

ఆత్మకూరు: కర్నూలు జిల్లా ఆత్మకూరు పట్టణాలుకా గ్రామోద్యోగులు ఇటీవల ఇక్కడి శ్రీ రైతు జగద్గురుమఠం ఆవరణంలో సమావేశమై నూరు సంవత్సరాలకు సంఘ అధ్యక్షులుగా శ్రీ పి. రామస్వామి రెడ్డిని, కార్యదర్శిగా శ్రీ ఎస్. వెంకటేశ్వరయ్యను, కోశాధికారిగా శ్రీ ఎ. నాగభూషణరావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

వేములవాడ: సంచాయతీ సమితికి చెందిన మూడు, నాలుగవ స్థాయి సంఘాలకు ఇటీవల ఎన్నికలను నిర్వహించారు. మూడవ స్థాయిసంఘానికి మామిడి సంచాయతీ సర్పంచ్ శ్రీ జె. ఆనందరావు నాలుగవ స్థాయి సంఘానికి సగుల సర్పంచ్ శ్రీ బి. రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కోరుకొండ: లైన్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రాజమండ్రి బ్రాంచి మేనేజరు శ్రీ ఎం. ఎస్. శాస్త్రి, బూదగుప్పాడి డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె. ఎస్. వి రామారావుతోను అర్వర్యాన ఇటీవల ఇక్కడి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆవరణంలోను, మచునూరు దోసకాయలపల్లిలోను మద్రాసుకు చెందిన శ్రీమతి సీతాలక్ష్మి, బృందావనం జీవితచరిత్ర గురించి బొమ్మలాట ప్రదర్శనను చేయించారు.

పెద్దాపురం: తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ వారి స్థానిక ఉప గ్రంథాలయంలో మహాత్మా గాంధీజీ 24 వ వర్ధంత్యుత్సవం జరిగినది. శ్రీ గోలి సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు.

మార్కాపురం: గాంధి వర్ధంతికి ఇక్కడి గాంధిపార్కు, ముత్యాలకాలువలు, జవహరి నగరంలో వున్న మహాత్మా గాంధి విగ్రహానికి అభిషేకంచేసి పూలమాలలను అలంకరించారు. శ్రీయుతులు అంకెశామిరెడ్డి, ఎ. వి. సుబ్బారావు, ఒ. వి. రమణయ్య, నిహెచ్. ఎ. ఎ. ప్రసాదరావు బి. కె. ప్రసాద్, కె. నిహెచ్, వెలగొండయ్య పాల్గొన్నారు.

అనపర్తి: 905రోజులపాటు భావచిత్రను మండపేటకు చెందిన శ్రీ పుప్పుమరాజు జనార్దనరావు విపులవ్యాఖ్యానాలతో ఉన్నారు. శ్రీ ద్వారంపూడి రాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన అనపర్తి గీతాప్రచారక సంఘం వారు దీనిని నిర్వహించారు.

రామచంద్రపురం: కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా రామచంద్రపురం పంచాయతీ సమితి అప్పర్ ప్రైమరీ స్కూలులో శ్రీ హెచ్. సిద్దలింగం గౌడ్ అధ్యక్షతన ఇటీవల జరిగిన సమావేశంలో విద్యార్థులకు కారుణ్యభావాలను పెంపొందింపచేయవలసిన సత్సంకల్పంతో కారుణ్య క్లబ్బును స్థాపించారు. క్లబ్బు ఆశయాలను వివరిస్తూ ఇంతు పంతేమారికారి శ్రీ పీలా రామకృష్ణ ప్రసంగించారు.

పెద్దనాపల్లి: మహాత్మాగాంధీకి 24 వ వర్ధంత్యుత్సవం పెద్దాపురం పంచాయతి సమితికి చెందిన పెద్దనాపల్లి హరిజనవాడలో జరిగినది. వి. డి. ఓ. శ్రీ పిడ్డిరెడ్డి రామచంద్రరావు సభను ప్రారంభించారు. సభకు శ్రీ కుచిమంచి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

గోపాలపురం: వర్తక సంఘాలకు ఈ కిందివారు ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నికయారు. అధ్యక్షులు: శ్రీ వర్చెడ్డి సత్యనారాయణరెడ్డి. ఉపాధ్యక్షులు: శ్రీ మద్దు వీరరాజు, సెక్రటరీ: షేక్ మన్నాసాహెబ్, కోశాధికారి: శ్రీ కొల్లూరి రంగారావు.

స్థానిక సంస్థలలో పార్టీ మనస్తత్వం

పనికిరాదని హిందూపురం పౌరసన్మాన సభలో శ్రీ అటల్ బిహారీ బాజ్‌పాయ్ అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, ఫిబ్రవరి 13 — అఖిల భారత ఉపసంఘం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ అటల్ బిహారీ బాజ్‌పాయ్ ఆంధ్రలో ఎన్నికల పర్యటన సందర్భంగా మొన్న ఇక్కడకు వచ్చారు.

శ్రీ బాజ్‌పాయ్ తమ కృతజ్ఞతలను తెలుపుతూ పురపాలక సంఘం సభ్యులు సేవా భావంతో ప్రజల అక్కరలను తీర్చవలెనని, రాజకీయ భావాలు, పార్టీ మనస్తత్వం మానివేసి పాలిటీలు, పంచాయతీలవంటి స్థానిక సంస్థలలో పుంజరాదని అభిభాషించారు.

ఈ సందర్భంగా స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆయన పౌర సన్మాన సభకు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ ఎం. వి. వి. శర్మ అధ్యక్షత వహించి ఆంగ్లంలో శ్రీ బాజ్‌పాయ్‌కు పౌర సన్మాన పత్రాన్ని సమర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వం సేల్స్ టాక్స్‌లో మునిసిపాలిటీ వారికి బాటా ఇవ్వవలెనని, వినోదపు పన్నులో కూడా హెచ్చు మొత్తం మునిసిపాలిటీలకు లభించేటు చూడవలెనని ఆయన అన్నారు.

కౌన్సిలరు శ్రీ ఎస్. దశరథరామయ్య వందన సమర్పణం కావించారు.

స్థానిక మహాత్మా గాంధి పురపాలక సంఘం మహోత్సవం పాతకాలం ఆవరణంలో బహిరంగసభ జరిగినది. శ్రీ బాజ్‌పాయ్ 45 నిమిషాలపేపు వుపన్యసించారు.

సభకు రాష్ట్ర జనసంఘం ప్రెసిడెంటు శ్రీ డి. మాన్యవ్రకాశరెడ్డి అధ్యక్షత వహించారు.

హిందూపురం నియోజకవర్గం అభ్యర్థి శ్రీ తంబి వెంకటరత్నం, మడకశిర రిజర్వుడు నియోజకవర్గం అభ్యర్థి శ్రీ కదిరెన్న, గోరంట్ల నియోజకవర్గం అభ్యర్థి శ్రీ రామచంద్రారెడ్డిగార్లను పరిచయంచేశారు.

కలెక్టరు వివరణ

నల్లగొండ, ఫిబ్రవరి 12— నల్లగొండ జిల్లా పన్నుకాని రైతులు, సామాన్యరైతులు వ్యవసాయకూలీల అభివృద్ధి పంథా పాలక సంఘ సమావేశం గతనెల 31న జిల్లా కలెక్టరు శ్రీ కె ఓబయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో నల్లగొండ కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య ప్రసంగిస్తూ పన్నుకాని రైతులు, సామాన్య రైతులు వ్యవసాయ కూలీల అభివృద్ధి పంథా ఇంతవరకు 19194 మంది పన్నుకాని రైతులను, 8871 మంది సామాన్య రైతులను గుర్తించినట్లు తెలియజేశారు. ఈ ఎజెన్సీ సంస్థ ద్వారా జరిగిన కృషిని ఆయన వివరించారు. ఎజెన్సీ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ పి. ఆర్. కె. ప్రసాద్ సంస్థ ద్వారా జరిగిన కృషిని సాధించిన ఫలితాలను సమీక్షించారు. సమావేశానికి జిల్లా అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎం. టెక్ పరీక్షా ఫలితం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 13— ఆంధ్ర విశ్వవిద్యాలయం 1971 ఫిబ్రవరిలో నిర్వహించిన ఎం టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) పరీక్షలో ఉత్తీర్ణులైన, 1972 జనవరిలో సమర్పించిన థీసిస్ ఆమోదింపబడిన రిజిస్టరు వంటి 8 అభ్యర్థులు ఎం.టెక్ ప్రతిష్ఠాత్మక పట్టాలు ఉత్తీర్ణులయారు.

మశూచి వ్యాధి నివారణ చర్యలు

శ్రీకాకుళం జిల్లాలో పెద్ద ఎత్తున ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఫిబ్రవరి 13— మశూచి వ్యాధి నివారణకు జిల్లాలో పెద్ద ఎత్తున గత ఒకటవ తేదీనుంచి కార్యరూపంలోకి తీసుకొంటున్నారు.

పట్టణాలలోను, గ్రామాలలోను ఐదు లక్షల మందికి టీకాలు వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

24 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న వెయ్యిమంది వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ బి. కామేశ్వరరావు నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ కుటుంబనియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, అందుకు వైద్య, ఆరోగ్య సిబ్బందికి గట్టి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమం ప్రారంభించిన మొదటి వారంలో 15వేల ప్రయివేటు టీకాసేవలతో సహా 125 వేల మందికి టీకాలు వేయడం జరిగింది.

అద్దంకిలో పంచాయతీ భవనం

శ్రీ చంద్రయ్యచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఫిబ్రవరి 13— ప్రకాశంజిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య మొన్న అద్దంకిలో రు 22 వేల వ్యయంతో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా కొరిసిపాడు పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి అధ్యక్షతన పంచాయతీ ఆవరణంలో సభ జరిగినది. పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

సభలో సబ్-కలెక్టరు శ్రీ కందా మోహన్, జిల్లా పంచాయతీ ఆఫీసరు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలోను పంచాయతీ కార్యాలయ భవనాలను నిర్మించవలెనన్నారు.

పంతమాగులూరు పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ చింతా వీరయ్య చౌదరి, జిల్లా పరిషత్తు అసిస్టెంటు ఇంజనీరు కూడా సభలో ప్రసంగించారు.

కొరిసిపాడు యం. డి. ఓ. కె. ఎల్. నరసింహస్వామి వందన సమర్పణం చేశారు.

ఒంగోలుజిల్లా వెటర్నరీ కౌంపౌండర్ల సంఘం

మార్కాపురం, ఫిబ్రవరి 13— ఒంగోలు జిల్లా వెటర్నరీ కౌంపౌండ్ల అసోసియేషన్ వారు ఇటీవల జిల్లా వెటర్నరీ ఆఫీసరు డాక్టరు ఎ. కమలాకరరావు అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ప్రెసిడెంటు: శ్రీ వి. సుందరరామయ్య, వైస్-ప్రెసిడెంటు: శ్రీ పి. సుబ్బరాయుడు, కార్యదర్శి: శ్రీ ఎ రామారావు, కోశాధికారి: శ్రీ పి. భాస్కరరావు.

జోనల్ కార్యదర్శులు: సర్వశ్రీ షేక్ ఇబ్రహీం పి. భాస్కరరావు, సయ్యద్ మొహిదీన్, బాబర్ మొహిద్దీన్, వి. ప్రకాశం, వి. రామారావు.

మనీడుపురంలో మంచినీటి ఎద్దడి

జిల్లా కలెక్టరుకు వినతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, ఫిబ్రవరి 13— కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా మనీడుపురం ప్రాంతంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా వున్నదని, ప్రజలకు త్రాగేనీరు లభించక, పండులకు తగు నీరు లేక బాధపడుతున్నారని శ్రీ ఎస్. వి. దాలిరెడ్డి ప్రభృతులు జిల్లా కలెక్టరు శ్రీ డి. ఆర్రోరకు మెమొరాండాన్ని సమర్పించారు.

ఆ ప్రాంతంలో బోలవరం దగ్గరకెసి కాల్వనుంచి సబ్ డివిజన్ ఏర్పాటుచేసి పంపాలని, మనీడుపురం, గోవిందపల్లి, దీబగుంట్ల మొదలయిన గ్రామాలలో రెండువేల ఎకరాల భూమికి నీరు సరఫరా కావడమే కాక, ఆరువేల మంది ప్రజలకు త్రాగునీరు పుష్కలంగా లభించగలదని, మనీడుపురంలో విగ్రహం ఏర్పాటుచేయడం వలన నీటి ఎద్దడి నివారింపగలదని, ఈ పర్యటన వెంటనే అమలుపరచవలెనని నీరు విజ్ఞప్తిచేశారు.

పశువుల సంపత్తి

నంద్యాల, ఫిబ్రవరి 13— మొన్న కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ డి. ఆర్రోరు నంద్యాల పంచాయతీ సమితికి చెందిన బాలాయపల్లి, బనగానపల్లి, పేరుపరం గ్రామాలలో 24 మంది హరిజనులకు ఉచితంగా మంచి జాతి బర్రెలను పంచిపెట్టారు.

ఈ బర్రెలను పంపాలోనుంచి సమితికి పంపారు.

సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ రాపు భూపాలరెడ్డి అధ్యక్షతవహించారు. వి. డి. ఓ. శ్రీ సిద్దిక్ స్వాగతం పలికారు. సమితి మేనేజరు శ్రీ పోలీరెడ్డి వందన సమర్పణం చేశారు.

విజయనగరం రేట్ పేయర్ల సభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఫిబ్రవరి 13— మొన్న ఇక్కడ జరిగిన రేట్ పేయర్ల సంఘం సభలో సంస్కృత విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పవలెని తీర్మానించారు.

సంఘం అధ్యక్షులు శ్రీ వాగుంటంకొండ శ్రీనివాసరావు మాట్లాడారు.

రహదారికి పేరు మార్పు

విజయనగరం, ఫిబ్రవరి 13— ఇక్కడ నాలుగుస్థంభాల పాలవున్న మెయిన్ రోడ్డు కాలేజి స్టేడియం మొదలు ప్రేమ సమాజం వరకు గల రహదారికి "మహారాజా ఆనంద గజపతిరాజా రోడ్డు" అని పేరు పెట్టవలెనని మునిసిపల్ కౌన్సిలరు శ్రీ కరుమంచి సత్యనారాయణ ప్రతిపాదించిన తీర్మానాన్ని కౌన్సిలర్లు మొన్న ఆమోదించారు.

దాసీల పట్టివేత

విజయనగరం, ఫిబ్రవరి 13— మొన్న సామాజిక సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. శ్రీరామమూర్తి, శ్రీ యం. ఎస్. నరసింహం, సూపరింటెండెంటు శ్రీ వై. వి. లక్ష్మీపతి ఎర్రచేలుణ్ణికింద దాడి చేసి, దొంగతనంగా దిగుమతి చేసిన పదివేల రూపాయల విలువగల చేతి గడియారాలను ఇక్కడి పేర్లవారి వీధిలో పట్టుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(రహదార్లు—భవనములు)

చిట్ టెండరు నోటీసు

నెం. 16. డి 4-71-72

పీట వేసిన టెండరు నమోదు కాండిన 1,2, మరియు 3.వ తరగతి కంట్రాక్టర్ల వద్దనుండి పేడుపొందిన పత్రములనుండి ఈ క్రింది తెలుపబడిన ఎలికి టమ్‌నమ్ కాంట్రాక్టు పద్ధతిపై రహదార్లు, భవనములు కాళ, విశాఖపట్టణము సర్కిల్, విశాఖపట్టణము సూపరింటెండింగు ఇంజనీయరువారి ఆఫీసునందు ది. 21.3.72 మధ్యాహ్నము 3.00 గం॥ వరకు తీసుకొనబడును. మరియు అదే రోజు మధ్యాహ్నము 3.30 గం॥ టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ప్రతిపాదిరావత్తు సొమ్ము	ధరావతుసొమ్ము ఎవరి శాఖకు జమ కట్టవలసినది	టెండరు షెడ్యూళ్ల ఖరీదు అమ్మకపు పన్నుతో సహా	పనిపూర్తిచేయు కాలము
1.	బొబ్బిలి-వంతరాం రోడ్డుమీదనున్నటు వంటి వేగావతినదిపై వంతెన నిర్మించుటకు	34,300	ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు, శ్రీకాకుళము	103.00	13 మాసములు

టెండరు నారముల కొరకు దరఖాస్తులను సూపరింటెండింగు ఇంజనీయరు (ఆర్ అండ్ బి) విశాఖపట్టణం సర్కిలు, విశాఖపట్టణము వారికి టెండరు షెడ్యూళ్ళ ఖరీదును పి. డబ్ల్యు డి.—III అపర్ రేటు పెన్సు పైన తెలియువరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మెడికల్ & హెల్త్ డిపార్టుమెంటు
నొటిఫికేషన్:2

మెడిసిన్‌లో దిగువ తెలియువరకటడిన పోను గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో ఆంధ్ర మెడికల్ కాలేజి విశాఖపట్టణం, మరియు గుంటూరు మెడికల్ కాలేజి గుంటూరులలో దిగువ పేర్కొన్న విధంగా 15-4-1972 నుండి ప్రారంభ మగును.

1. డి. ఎమ్. ఆర్. టి. 2 సంవత్సరములు ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్టణం
2. డి. ఎమ్. ఆర్. డి. 2 సంవత్సరములు గుంటూరు మెడికల్ కాలేజి గుంటూరు

కోర్సునకు వెళ్ళవలచే మెడికల్ గ్రాడ్యుయేట్లు రు. 1/- (ఒక రూపాయి మాత్రము)కాలజి కొంటను వ్రద నగదుగా చెలించిగాని లేదా మనిఆర్డరు ద్వారా చెల్లించిగాని ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి విశాఖపట్టణం వారి కార్యాలయము నుండి దర్ఖాస్తులో వున్నవిధముగా ఫారములు పొంది దాఖలు చేయవలయును మనిఆర్డరుద్వారా చెల్లించగోరువారు వారి పూర్తి చిరునామా, అభ్యర్థనలోను, మనీ ఆర్డరు కూపనులోను స్పెషలాలలో వ్రాయాలి. మరియు "Application For DMRT/DMRD Course అని కూడా వ్రాయాలి ఈ అప్లికేషన్ చేసే పద్ధతి చేయబడిన యిలాంటి విధముగా ఎంపు దరఖాస్తులు ఎరికీలించబడవు ఒక కోర్సునకు ఒక ఫారము వుపయోగించాలి. తప్పుతోనూడిన దరఖాస్తు లేదా అసంపూర్తి సమాచారము కలిగిన దరఖాస్తులు మరియు గడువు తేదీ తర్వాత చేసుదరఖాస్తులు అభ్యర్థికి ఎటి సమాచారము తెలుపకన కిరాకరించబడును.

పర్వినుగో వున్న అభ్యర్థులు తమ దరఖాస్తులు ప్రోఫార్ఫానల్ ద్వారా పంపుకోవాలి. మరియు అడ్మిషన్కాపి నిర్ణయించబడిన ఆఖరుతేదీకి ముందుగానే దిగువ వంతకముదారునికి చేరునట్లు పంపాలి.

దరఖాస్తు ఫారములు యిచ్చుటకు ఆఖరు తేదీ 28-2-1972 అయివున్నది. మరియు పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు అందుకొనుటకు ఆఖరు తేదీ 15-3-1972 అయివున్నది. పూర్తి చేసిన దరఖాస్తు ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్టణం వారి కార్యాలయమునకు 15-3-1972 తేదీ సాయంత్రం గం 5.00 నాటికి లేదా ఆ లోపుగాని చేరునట్లు పంపవలయును.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర మెడికల్ కాలేజి,
విశాఖపట్టణం.

పార్వతీపురం మునిసిపల్ ఆఫీసు
నోటీసు

Ro. No. 2612 A2/71

యీ ప్రకటన ద్వారా యావన్మంది ప్రజలకు తెలియజేయన మేమనగా పార్వతీపురం మునిసిపల్ కౌన్సిలువారు నెం. 191వ తే 31-12-71 తీ గం తీర్మానములో యీ దిగువ నుదహరించిన ప్రకారంగా వారు చార్జీలను ఎక్కువచేయుటకు తీర్మానించి యున్నారు.

I నీటి పన్ను రేటు

	ప్రస్తుతపు రేటు	హెచ్చింపబడిన రేటు
I వ నీటి పన్ను	రూ. 4-00	రూ. 5-00
II వ నీటి పన్ను	రూ. 3-00	రూ. 4-00
III వ నీటి పన్ను	రూ. 2-00	రూ. 3-00

II మీటరు చార్జీలు

1. గృహ వుపయోగం	రు. 3-12 — 1000 గాలన్లకు	రు. 4.12 — వెయ్యి గాలన్లకు
2. ఆఫీసుమరియుగృహ వుపయోగం లేది	రు. 5.00 — 1000 గాలన్లకు	రు. 6.00 — —డిటో—
3. నివాస యోగ్యమైన హోటల్సు	రు. 4.00 — 1000 గాలన్లకు	రు. 5.00 — వెయ్యిగాలన్లకు
4. హోటల్సు, లాడ్జింగులు	రు.5.00 — 1000 గాలన్లకు	రు. 6.00 — వెయ్యిగాలన్లకు
5. యిండస్ట్రియల్ అండర్ టేకింగ్సు	రు. 6.00 — 1000 గాలన్లకు	రు. 7.00 — వెయ్యిగాలన్లకు

III మీటరు రెంటు మరియు సర్వీసు చార్జీలు

	ప్రస్తుతపు రేటు	—	హెచ్చింపబడిన రేటు
¾" సైజు మీటరు	రూ 1-50	—	రూ. 2.00
¾" సైజు మీటరు	రూ 1-75	—	రూ. 2-25
1" సైజు మీటరు	రూ 2-00	—	రూ. 2-50
2" సైజు మీటరు	రూ. 2-50	—	రూ. 2-75

పదను హెచ్చింపబడిన రేటు వివరముపై ఎవ్వరైనా అక్షేపణలున్నయెడల ఈ ప్రకటన వెలువడిన తేదీనుండి 30 దినములలోగా మునిసిపల్ ఆఫీసునకు పదను అక్షేపణలు దాఖలు చేయవలెను. పకాలములో రాని అక్షేపణలు విచారింపబడవు.

(సం) ఎస్. జగ్గిరెడ్డి,
కమీషనరు.

1-2-1972

క్రీడాభిరామం
పశ్చిమ గోదావరిజిల్లా ఆటలపోటీల ఫలితాలు

విజయవాడ, ఫిబ్రవరి 13—జనవరి రెండు నుంచి 30వ తేదీవరకు ఇక్కడి ప్రభుత్వ కళాశాలలో ఎత్తిపు గోదావరిజిల్లా క్రీడోత్సవాలను నిర్వహించారు మొత్తం తొమ్మిది కళాశాలలు ఈ పోటీలలో పాల్గొన్నాయి. ఈ పోటీల నిర్వహణకు ప్రజలు ఎంతగానో సహకరించి, కప్పులు, షీల్డులు మొదలైనవి విశాలంగా ఇచ్చారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖమంత్రి శ్రీ మూర్తిరాజు ఒక పెద్ద వెండికప్పును బహూకరించారు. మునినీపరి చైర్మన్ శ్రీ కె. శ్రీరాములు తొలిరోజు ఎత్తు కవాతు చేయగా, డాక్టర్ వి.వి.ఎల్.ఎన్. రాజు క్రీడల ప్రారంభించారు. బహుమతులు అందజేసే సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు శ్రీ ఎం కృష్ణారావు అధ్యక్షత వహించారు. విజయవాడ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ యన్. వి. సుబ్బారావు అతిథులకు స్వాగతం చెప్పారు. విజయవాడ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సూర్యనారాయణ వీర్కోలు ఉపన్యాసం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి సుబ్రహ్మణ్యేశ్వరి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ బి యన్. సూర్యనారాయణరాజు వందన సమర్పణ చేశారు.

ఆరోజున్ కప్ ఎలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు లభించింది. ఎలూరుకు చెందిన శ్రీ పి. పాండురంగారావు ఛాంపియన్‌గా ఎన్నికయ్యారు. క్రికెట్‌లో విజయవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, దాన్మెంటన్‌లో ఎలూరు జూనియర్ కళాశాల, వాలీబాల్‌లో విజయవాడ జూనియర్ కళాశాల కబడీలో ఎలూరు కళాశాల, పుట్‌బాల్‌లో ఎలూరు కళాశాల, కొక్కోలో గన్నవరం జూనియర్ కళాశాల గెలుపొందాయి.

గుంటూరు జిల్లా అథెలెటిక్ అసోసియేషన్ కార్యవర్గం

గుంటూరు, ఫిబ్రవరి 13— గుంటూరు జిల్లా అథెలెటిక్ అసోసియేషన్ ఈ క్రింది కార్యవర్గంతో ఏర్పరిచారు:

అధ్యక్షులు: శ్రీ ఎస్. చంద్రశేఖరన్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు.

ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎల్. వి. జి. కృష్ణమూర్తి, కె. రవి, జి. గాంధీ చౌదరి, గుంటూరు, యు. మురళీ మోహన్, తెనాలి, డాక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు, గుంటూరు, శ్రీమతి పాన్నితిబాయి, గుంటూరు.

కార్యదర్శి శ్రీ యం. విక్టర్ ఇమ్మాన్యుయేల్, గుంటూరు.

సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు వి. వి. పున్నయ్య, తెనాలి. వై. బాలకృష్ణమూర్తి, గుంటూరు, కోశాధికారి: శ్రీ కె. ఎస్. ఆర్. ఆంజనేయులు, గుంటూరు, మరి నలుగురు కార్యవర్గ సభ్యులు.

మార్చి మూడవ వారంలో గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడానికి అసోసియేషన్ నిర్ణయించింది.

శ్రీకాశవాణి

మంగళవారం, ఫిబ్రవరి—15

విజయవాడ (357.1 మీటర్లు)

ఉ॥ 6-10 భక్తి రంజని. 6.55 దేశభక్తి గీతాలు. 7.15 లయ విన్యాసము, 7-30 వాద్యబృందం. 7 45 సంగీత శకలం. 8-20 అరిపిరాల సత్యనారాయణమూర్తి: వయోలిన్ మా॥ 11.45 పాఠశాలలకు. 1-10 ఎనిడి పంటలు. 1-30 వనితావాణి 2-10 పాఠశాల హైస్కూల్స్. సా॥ 5.30 అరిపిరాల సత్యనారాయణమూర్తి: వయోలిన్. 6.15 పురాణ కాలక్షేపం: వి. అన్నపూర్ణయ్య శాస్త్రి 6-25 వ్యవసాయదారులకు. 7.15 పండితీనులు. 7.45 యువవాణి. 9-15 హైదరాబాద్ వరలె

హైదరాబాద్-ఎ (405.4 మి)

ఉ॥ 6-10 భక్తిరంజని 6.45 ఎన్. ఎల్. ఎ, శాస్త్రి: వయోలిన్ 7.15 లలితావందనదర్శన: గాత్రం. 7.45 మీట్ ఏ థాలెంట్. మా॥ 11.45 ఉన్నతపాఠశాలలకు 1-10 ఎన్. ఎల్. ఎ. శాస్త్రి: వయోలిన్ 1-30 వనితావాణి: 2.10 పాఠ హైస్కూల్స్ సా॥ 5.30 లలితా వందనదర్శన: గాత్రం. 6.30 వ్యవసాయ దారులకు 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.45 లలిత సంగీతం 8.00 చిత్రగీత వలెసు, 8.30 లలితావందనదర్శన: గాత్రం. 8.45 విచిత్రాన్న (నాటిక) రచన. పన్యాల రంగనాథరావు. 9-15 ఎన్. ఎస్ శ్రీనివాస్, వేణువు

హైదరాబాద్—బి (217.4 మి)

ఉ॥ 6-40 ఈశ్వరఅల్లాతేరేనాం, 7-05 రేడియో కళాశాల. 7-35 లలిత సంగీతం. 7-50 ఫేస్ టు ఫేస్, 8 00 యూనివర్సిటీ ఛాన్ మా॥ 2.00 హరిప్రసాద్ చౌరసియా: వేణువు, 2.30 శ్రీలంక. సా॥ 5-30 హిందుస్థానీ సంగీతం 6-10 రంగుల తెర. 7-05 కర్నాటక సంగీతం, 7-20 మాగజైన్ ప్రోగ్రాం, 8-05 ఆంధ్రభాగవతం. డాక్టరు పాండురంగారావు, 8.15 రేడియోన్యూస్ రీల్.

మద్రాస్ - ఎ (211.3 మీటర్లు)

ఉ॥3-35 సంగీతామృతం: పోలేటి వెంకటేశ్వర్లు, అన్నక్కుడి వెంకట్రామ అయ్యరి, 7-45 వాద్యగోష్ఠి. 8-00 ఎం. సుబ్బులక్ష్మి గాత్రం, మా॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12.04 మేనకా కృష్ణమూర్తి. 12-50 మెలిశై. ఆర్.ఎస్. బాలన్, 2-10 ఎ. వేణుగోపాలరెడ్డి ముఖవీణ, 2 30 మేనకా కృష్ణమూర్తి. 3 14 ఉన్నత పాఠశాలలకు. 3-24 మెలిశై. సా॥ 5.00 వాద్యసంగీతం, 5-04 ఎస్.ఎస్. ప్రభావతి: వీణ. 6-30 వాద్య సంగీతం, 7.30 వ్యవసాయదారులకు. 8.00 కెంపులిర్: కొత్త గేయాలు 8.15 పీరియల్ కథావిక, 8.30 గీత మంజరి, 8.45 టాక్. 9-15 తిరువేంగడు పి. సుబ్రహ్మణ్య పిళ్లై: నాదస్వరం 10-30 హిందుస్థానీ సంగీతం.

మద్రాస్-బి (410.7 మీటర్లు)

ఉ॥ 6-35 యూనివర్సిటీ ఆఫ్ ది ఎయిర్ 6-45 కరామ సంగీతం. మా॥ 12.40 వాద్య సంగీతం. 12-50 మద్రాస్ వరలె. సా॥3.30 యువజనుల కరాంక కార్యక్రమం: ఎత్తిరాజ్ కాలేజి విద్యార్థినులు. 7.15 ఇందుధారతం, 8.04 ఇలయరారతం. 8.25 ఇతర ప్రాంత సంగీతం 9-15 స్పాట్ లైట్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (రహదార్లు-భవనముల శాఖ)
చిఫ్ టెండరు నోటీసు

నెం. 8/హెచ్ డి/71-72

సీలువేసిన టెండర్లు రిజిస్టర్డుకాబడిన వ్యక్తులమంది లేదా క్రమదు నదుపుటలో అనుభవము గడించి రిజిష్టరుకాబడిన వరములనుండి ఈ దిగువ నుదహరించిన పనికొరకు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ రహదారు, భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పాదేరువారి ఆఫీసునందు తేది 13-3-72 మధ్యాహ్నము గం॥ 4.00 వరకు తీసుకొనబడును. టెండర్లు తిరిగి అదే రోజున గం, 4.30 నిమిషములకు తెరువబడును. మిగిలిన వివరములు ఈ ఆఫీసునుండి పొందవచ్చును.

వరుస నెం.	పనిపేరు	ధరావత్తు సొమ్ము	ధరావత్తు సొమ్ము ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖాతాకు కట్టవలసినది	టెండరు షెడ్యూలు అమ్మకపు వన్నుతో సహా	కాంట్రాక్టు వ్యవధి
1.	భీమునిపట్నం - నర్సీపట్నం రోడ్డులో రోలుగుంటవద్ద షన్న (అరుగు కి.మీ. 101-10) డి పార్టు మెంటు యొక్క క్రమబద్ధ 12 మి. మీ. నైజుహార్డు బ్లాస్ట్ గ్రానైటు చిప్స్ తయారు చేయుటకు	రు.5,100/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. ఆర్. అండ్ బి. పాదేరు.	రూ. 50 + 1.50 ఎస్. టి.	12 నెలలు (పండ్రెండు నెలలు)

టెండరు పారమాల కొరకు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, (ఆర్ అండ్ బి) పాదేరు వారి ఆఫీసునకు అప్లికేషనులు తేది 10-3-72 to 13-3-72 లోగా పంపవలెను. మూగవకాను, ఆ పైబడిన సివిల్ పనులు చేయు కాంట్రాక్టర్లుమాత్రమే పై పని టెండరు పెట్టుటకు అర్హులు.

ఎగ్జిక్యూటివ్ యింజనీరు,
ఆర్ అండ్ బి, పాదేరు.

ఆరోగ్యంగా వుండేందుకు మార్గదర్శకులు
డా॥ రాయ్
(Govt Regd.)
నెక్స్ ప్రెషరిస్టు
(గుప్త రోగ నివారణ నిపుణులు) సంప్రదించు వేళలు: ఉ॥ 8-1, సా॥ 4-9-30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3

దిగువ పేర్కొన్న వాహనములకు ఆఫర్లు కొరబడుచున్నవి
1. 1966 మోడలు టి. ఎం. బెంజి వెహికల్, 10 టన్నులు (ఎపి టి: 9210)
2. 1966 మోడలు టి. ఎం. బెంజి వెహికల్, 10 టన్నులు (ఎపి ఎం: 968)
3. 1966 మోడలు డాడ్జి వెహికల్, 7 టన్నులు (ఎపి టి. 9427)
4. 1965 మోడలు టి. ఎం. బెంజి వెహికల్, 9 టన్నులు (ఎం హెచ్ వి 1305).
ది మేనేజింగ్ డైరెక్టరు
ది నహాయిర్ ఫైనాన్స్ & ఇన్‌వెస్టుమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్.
పాత ఎం.ఎల్.ఎ. క్వార్టర్సు ఎదుట
3-6-284, హిమాయత్ నగర్,
హైదరాబాద్—అం. ప్ర. ఫోను నెం. 35745

అరిక దిగుబడినిచ్చే IR-8, పద్మ మరియు ఇదు లాంటి వరిక్రొత్త వరి రకాలు క్రిమి మరియు బూజు తెగుళ్ళకు సులువుగా గురి కాగలవని తెలుసుకొనబడింది.

అధికంగా వరి పండించటానికి చువదేశం చేస్తున్న శరీరప్రదర్శనానికి ఇది తీరని అపకారం. మా పరిశోధనలాబొరేటరీలో అభివృద్ధి పరచబడిన "సైప్రొసైక్లిన్ మరియు అరియోఫంగిన్"లు క్రిమి మరియు బూజు సంబంధమైన తీవ్రతమును నిరోధించి వరి పిత్తనాలకు, మొక్కలకు సంపూర్ణమైన రక్షణ నివ్వగలవు. వాటిని నివారించటం చాలా తేలిక.

పిత్తనాలను వర్షే ముందు "సైప్రొసైక్లిన్ మరియు అరియోఫంగిన్" సొల్యూషన్‌లో నానబెట్టండి. నాటే అప్పుడు నాటునైన, లేదైన మొక్కలు పెరిగే సమయంలో అదులైన స్ప్రే చెయ్యండి.

ఇది చాలా సులభమైనది, పొదుపైనది మరియు చాలా దాయకమైనదని అనేక ప్రయోగాత్మకమైన వ్యవసాయ క్షేత్రాలలో వాడి ఋజువు చేయబడినది.

ఇతర వివరాలకు ఈ క్రింది ఎడ్రసుకు వ్రాయండి:
HAI
HINDUSTAN ANTIBIOTICS LTD (PIMPRI)
హిందూస్తాన్ యాంటిబయోటిక్స్ లిమిటెడ్
(ఒక భారత ప్రభుత్వ సంస్థ) పింప్రి-పూనా-18.
ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిబ్యూటర్లు: M/s ఉషా అగ్రో కెమికల్స్, ఏలూరు రోడ్, విజయవాడ-3.
Yours & Boy/HA-7128-TL

దురుసుగా కార్లు నడిపే డ్రైవర్లు చెప్పుచున్నారు వైర్‌స్టోన్ ధృఢమైన టైర్



ఎక్కువమైళ్ళ సేవకు కోసం, అధిక మరికి మరియు ఎక్కువ రీట్రెడ్ లు చేయించుకొనే అవకాశం కోసం మూడంతల బలిష్టమైన నిర్మాణం.



ఫైర్‌స్టోన్

ఫైర్‌స్టోన్ మీ సమీపమునగల ఫైర్‌స్టోన్ డీలరును నేడే చూడండి

సిఫారసు చేయబడిన ఫైర్‌స్టోన్ ప్యాసెంజర్ కారు టైర్ చిల్లర ధరలు
అంబాసడర్ 5.90-15 తెలుపు నలుపు 6 పి.ఆర్. రూ. 174-99 5 90-15 నలుపు 6 పి.ఆర్. రూ. 155. 39 లోరినో లక్సీ స్పెషల్ 5. 90-15 నలుపు 6 పి.ఆర్. రూ. 170-92 ఫియట్ 5. 20-14 తెలుపు, నలుపు 6 ఎ ఆర్ రూ. 149. 99 స్టాండర్డ్ 5.60-13 తెలుపు, నలుపు 6 పి.ఆర్. రూ. 164-57 5. 20-13 తెలుపు, నలుపు 6 పి.ఆర్. రూ. 159-95 విల్లీస్ 6.5 6 00-16 GGND 6 పి ఆర్. రూ. 221-13 (అమ్మకపు పన్ను మరియు స్థానిక పన్నులు అదనం.)



ఫిబ్రవరి 17 ఉదయం 10 గం॥ 20 ని॥ ఆటతో ప్రారంభం!

నవభారత్ మూవీస్
రైతుకుటుంబం
దర్శకత్వం: తాతినేని రామారావు నిర్మాతలు పి వి సుబ్బారావు, పి ఎస్ ప్రకాశరావు
నిర్వహణ: ఎ. పూర్ణచంద్రరావు

లక్ష్మీ ఫిలింస్

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor : Narla Venkateswara Rao.